

## చిత్రలేఖనంలో తెలంగాణ తేజం రమేష్‌కు ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్

**నాంపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త :** కళలే పరమావధిగా, ఆ కళలపట్ల అచంచలమైన ఆసక్తి, నిబద్ధత, అనురక్తే లక్ష్యంగా తనదైన అద్భుత కళ చిత్రలేఖనంలో ప్రతిభను చాటుకుంటూ జాతీయ యువజన దినోత్సవం 2023ను పురస్కరించు కొని స్వామి వివేకానంద 160వ జయంతి వేడుకల సందర్భంగా స్వామి వివేకానంద యొక్క అతిపెద్ద రూపురేఖల రేఖాచిత్రాన్ని కళ్లుమిరు మిట్లు గొలిపేలా చిత్రీకరించి, లక్ష్యం పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ ఉండదని తన సంకల్పాన్ని నిరూపించుకున్న ప్రముఖ చిత్రకారుడు బైరు రమేష్ ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తన పేరును నమోదుచేసుకొని సంబంధిత రికార్డు సర్టిఫికెట్‌ను పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు చేతులమీదుగా అందుకున్నారు. ఇండియన్ బు క్ ఆఫ్ రికార్డ్స్ హైదరాబాద్‌లోని పికాసో ది స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ నుండి రమేష్ బైరును ఇండియన్ వరల్డ్ రికార్డ్స్‌తో ప్రదానం చేసినందుకు ఆచార్య కిషన్‌రావు రమేష్‌ను ఎంతగానో అభినందిస్తూ మున్ముందు మరిన్ని ప్రపంచ రికార్డులను కైవసం చేసుకొనేలా తన చిత్రలేఖన కళకు మరింత మెరుగుపెట్టాలని సూచించారు.

# హైదరాబాద్ వార్త



# తడిసి మోపెడు..!

- ఎన్నికల ప్రచార వ్యయంపై అభ్యర్థుల బెంబేలు
- ఖర్చుతో వేగలేకపోతున్న అభ్యర్థులు
- ఇప్పటికే 60 రోజులుగా జనంలో అధికార పార్టీ నేతలు
- రేపో ఎల్లుండో బిజెపి, కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా



**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** ఎన్నికలు దగ్గర పడుతుండడంతో జనంలో మమేకమయ్యేందుకు అభ్యర్థులు అన్ని ఎత్తులు వేస్తున్నారు. జనంతో కలిసి సందడి చేసి మీలో ఒకరిమని కలిసి పోయేందుకు ప్రయత్నం చేస్తున్నారు. బిఆర్ఎస్ అధినేత, సిఎం కెసిఆర్ ఆగస్టు 21న ఆ పార్టీ అభ్యర్థులను ప్రకటించారు. అయితే గ్రేటర్‌లో బిఆర్ఎస్ అభ్యర్థులకు టికెట్లు దక్కిన ఆనందం నిలవడంలేదు. ఇప్పటి నుంచే చేయాల్సిన ఖర్చు తలచుకొని వారి ఆనందం ఆవిరైందంటున్నారు. ఎన్నికలకు నెల ముందు అభ్యర్థుల్ని ప్రకటిస్తే ఆ నెల రోజులు ఖర్చు చేస్తే సరిపోయేది. వచ్చే నెల 30వ తేదీన జరిగే పోలింగ్ వరకు దేనికీ వెనుకాడకుండా ఖర్చు చేయాల్సిందే. ఈసారి కూడా మరో ముందస్తుగా అభ్యర్థిత్వాలు ఖరారు కావడంతో ఇటు ఆనందంతో ప్రచారం చేయాలా లేదా తడిసి మోపెడవుతున్న ఖర్చులు చూసి జడుసుకోవాలా? తెలియని పరిస్థితి నలెకొంది. ఎన్నికల సంఘం ఒక్కో అభ్యర్థి రూ.40లక్షల వరకు మాత్రమే వెచ్చించాలని నిబంధనలు విధించింది. ఆ మొత్తంతో ప్రచారం పూర్తయ్యే అవకాశం లేదు. ఇప్పటికే ఒక దఫా నియోజకవర్గంలో కలియదిరిగారు. ప్రజల ఆశీర్వాదాలు పొందేందుకు ప్రచారం సాగిస్తున్నారు. ప్రచారంలో భారీ సంఖ్యలో కార్యకర్తలను వెంటబెట్టుకోవాలి. ర్యాలీలు తీయాలంటే వేలాది బైక్‌ల్లో పెట్రోల్ నింపాలి. వాహనాల రవాణా, ప్రచార సామాగ్రి లాంటివి బోలెడు ఖర్చులు ఉంటాయి. వాటన్నింటినీ తట్టుకోవడం మామూలు విషయం కాదు. పైగా జీఎస్టీ అమలుతో అన్ని ధరలు ఆకాశాన్నంటేలా ఉన్నాయి. పెరిగిన ధరల ప్రభావం అభ్యర్థులకు అభ్యర్థులకు పెనుభారంగా మారింది. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా మంది మార్బలం ఉండేలా జాగ్రత్త పడుతున్నారు. వెంట ఎంత ఎక్కువ మంది ఉంటే అంత బలమైన అభ్యర్థి అనే సంకేతం ప్రజల్లోకి వెళ్తుందని భావిస్తోన్న పలువురు ఆ దిశగా ప్లాన్ చేసుకుంటున్నారు. ఇంతకు ముందు నియోజకవర్గంలో ఏదైనా కార్యక్రమానికి ఎమ్మెల్యే వెళితే ఆయన అనుచరులతో పాటు వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు పాల్గొనేవారు. ఇప్పుడు పరిస్థితి రివర్స్ అయ్యింది. అభ్యర్థులే ఫోన్ చేయించి మరీ అందరినీ పిలుచుకోవాల్సిన పరిస్థితి. క్షేత్రస్థాయిలో పని చేయాలని ఇప్పటికే స్పష్టమైన ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది. దీంతో నియోజకవర్గంలో ఎక్కడకు వెళ్లినా మంది మార్బలం ఉండేలా జాగ్రత్త పడాల్సి వస్తోంది. దేనికైనా లక్షలు వెచ్చించాల్సిందే. దీంతో అభ్యర్థిత్వం దక్కిందన్న ఆనందం కంటే ఆర్థిక వనరుల సమీకరణ వారికి కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. దీంతో రాజకీయమంటే దనంతో కూడుకున్నదిగా మారిపోయింది.

గ్రేటర్ పరిధిలోని 24 నియోజకవర్గంలో గోషామహల్, నాంపల్లి, మల్కాజీగిరి మినహా అన్ని సెగ్మెంట్లకు అభ్యర్థులను ప్రకటించారు. కాగా కాంగ్రెస్, బిజెపి ఇంకా ప్రకటించలేదు. తొలి జాబితా రేపో ఎల్లుండో వస్తుందని అంటున్నారు. కొందరు కాంగ్రెస్ నేతలు తమకు టికెట్ రావడం ఖాయమని భావించి ఇప్పటికే పోటాపోటీగా ప్రచారం చేస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థులు ఖరారైనా స్థానాల్లో అసంతృప్తులు చల్లబడినట్లు కనిపిస్తున్నా...చాలా చోట్ల చాపకింద నీరులా విస్తరిస్తోంది. ఇన్నాళ్లా తమను పట్టించుకోకపోవడం, చాలావరకు సిట్టింగులకే టికెట్లు ఇవ్వడంతో రెండోస్థాయి కేడర్ రగులుతోంది. కొన్ని నియోజకవర్గాల్లో అసంతృప్తుల జాబితా తయారు చేస్తున్నట్లు సమాచారం. జాబితా అందిన తర్వాత వారిని పిలిచి మాట్లాడటమా లేదంటే స్వయంగా వెళ్లి కలవడమా అన్న దానిపైనా అభ్యర్థులకు త్వరలోనే నాయకత్వం సూచనలు చేసే అవకాశం ఉందని పార్టీ వర్గాల సమాచారం. ఇదిలా ఉంటే ఇంకా అభ్యర్తులు ఖరారు కాని బిజెపి కాంగ్రెస్ ఆశావహులు భయం భయంగానే ఉన్నారు. రెండు మూడు రోజుల్లో అభ్యర్థులు సైతం ఖరారు అయ్యే అవకాశాలు ఉండడంతో ఆశపడి భంగపడ్డ నేతలను ఎలా శాంతింపజేయడమన్న చర్చ ఆ రెండు పార్టీలో సాగుతోంది. ఇప్పుడు నిర్లక్ష్యం చేస్తే ఇతర పార్టీల వైపు మొగ్గు చూపే ప్రమాదముందనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. అభ్యర్థుల ప్రకటన తర్వాత ఎవరూ అసంతృప్తికి గురి కాకుండా ఉండేలా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని బిజెపి, కాంగ్రెస్ పార్టీల ఆశావహులు ఆపార్టీల అధిష్టానాన్ని కోరుతున్నారు.



## కూకట్‌పల్లిలో బతుకమ్మ వేడుకలు షురూ

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు అద్దంపట్టే బతుకమ్మ వేడుకల్లో భాగంగా గురువారం కూకట్‌పల్లి పాత గ్రామంలో బతుకమ్మ వేడుకలు పెద్ద ఎత్తున ప్రారంభం అయ్యాయి. కూకట్‌పల్లి ప్రాంతంలో బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేకత ఉంది. నగర శివారు ప్రాంతాల్లో ఎక్కడ జరగని వేడుకలు కూకట్‌పల్లి ప్రాంతంలో ప్రతి సంవత్సరం ఎంతో ప్రతిష్టాత్మకంగా జరుగుతూ వస్తున్నాయి. ఈ సంవత్సరం కూడా కూకట్‌పల్లి ప్రాంతంలో గురువారం సాయంత్రం బతుకమ్మ వేడుకలు ఘనంగా ప్రారంభించారు. తొమ్మిది రోజులపాటు జరిగే ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి వివిధ రకాల పూలతో బతుకమ్మలను అలంకరించి ఆడిపాడి పండుగను ఘనంగా జరుపుకుంటారు.

## ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్‌కు ఘనంగా సన్మానం



శ్రీధర్‌ను సన్మానిస్తున్న వకుళాభరణం కృష్ణమోహన్, కిశోర్‌గౌడ్, శుభప్రద్‌పటేల్, ఉపేంద్ర, సూర్యారావు తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 12,ప్రభావార్త:** ఎంబిసి కార్పొరేషన్ చైర్మన్‌గా ఇటీవల ఎన్నికైన నందికంటి శ్రీధర్‌ను వివిధ ఎంబిసి సంఘాలు ఘనంగా సన్మానించాయి. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మేదరి సంఘం ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన ఈకార్యక్రమంలో బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్,సభ్యులు కిశోర్‌గౌడ్, శుభప్రద్‌పటేల్, సిహెచ్ ఉపేంద్రలతోపాటు బిసిసమాజ్ అధ్యక్షులు సంగెం సూర్యారావు తదితరులు హాజరై సన్మానించారు. ఈసందర్భంగా వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ ఎంబిసి కులాలకు ప్రత్యేకంగా ఆర్థికంగా చేయూతనిచ్చిన ఘనత సిఎం కెసిఆర్‌దేనన్నారు. బిసి,ఎంబిసిలుగా గుర్తించి చేయూతనివ్వ డం ఆయన దార్శనిక దృష్టికి నిలువుటద్దం అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిసంక్షేమ పథకం పేదవర్గాల ఉకటుంబాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. మేదర సంఘం అధ్యక్షులు మురళి కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమానికి వీరభద్రీయ సంఘం అధ్యక్షులు వీరస్వామి, సంచార కులాల సంఘం అధ్యక్షులు నరహరి, బిసిదళ్ అధ్యక్షులు కుమారస్వామి, అరెకటిక నాయకుడు నేతికార్ ప్రేమ్‌లాల్, గంగిరెద్దుల సంఘం నాయకులు నరసింహం, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీఐ చట్టం అవినీతి పరుల ఆటకట్టేందుకు దోహదం

**శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్**

**హైదరాబాద్, అక్టోబరు 12,ప్రభాతవార్త:** సమాచార హక్కుచట్టం అవినీతి పరుల ఆటకట్టించేందుకు ఉపయోగపడుతుందని దీనిపై ప్రజలు చైతన్యం అయితేనే సమాజంలో మార్పు వస్తుందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్ అన్నారు. ఈమేరకు గురువారం సమాచార హక్కుచట్టం అవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని చట్టం పరిరక్షణ సమితి చైర్మన్ కేశవులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆర్టీఐ ఛీఫ్ కమిషనర్ వర్రె వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జాతీయ అవగాహన సదస్సును నిర్వహించారు. దీనిని బండా ప్రకాశ్‌తోపాటు జస్టిస్ గ్రంథిభవాని ప్రసాద్, రిటైర్డ్ ఐఏఎస్ ముక్తేశ్వర్‌రావు ,రిటైర్డ్ సిబిఐ అధికారి బాలకిషన్ తదితరులు హాజరై ఆర్టీఐచట్టంపై రూపొందించిన బుక్, కరపత్రం ఆవిష్కరించారు. ఈసందర్భంగా బండా ప్రకాశ్ మాట్లాడుతూ సమాచార హక్కుచట్టం ద్వారా ప్రతి పౌరుడు తనకు కావల్సిన ఏసమాచారమైన పొందే అవకాశం ఉంటుందనన్నారు. ప్రభుత్వ పరంగా జరిగేది ఏదైనా ప్రతిపౌరుడు తెలుసుకునే బాధ్యత ఉంటుందని ఈచట్టం కింద సమాచారం సేకరించడం ఒక ఆయుధంగా ఉపయో గపడుతుందన్నారు. అందుకే కొంతమంది సమాచార హక్కు చట్టం అనగానే భయపడుతారన్నారు. ఈచట్టంపై పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు వీలైనన్ని సదస్సులు నిర్వహించి దాని ప్రాముఖ్యతను వివరించాలన్నారు. వర్రె వవెంకటేశ్వర్లు మాట్లాడుతూ అధికారులు ప్రజలకు జవాబుదారిగా ఉంటేనే పరిపాలనలో పారదర్శకత ఉంటుందని తద్వారా అవినీతిని అరికట్టేందుకు వీలుంటుందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ ఉషారాణి, ఐఎఫ్‌టియు అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మినిఅంగన్‌వాడీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



బుక్‌లెట్ ఆవిష్కరిస్తున్న బండ ప్రకాష్, వర్రె వెంకటేశ్వర్లు, కేశవులు, ముక్తేశ్వర్‌రావు

## 15న జరిగే బిసిల రాష్ట్ర మహాసభలకు రండి

**వివిధ పార్టీల నేతలకు బిసి సంక్షేమసంఘం ఆహ్వానం**



మధుయాష్కీగౌడ్‌కు ఆహ్వానపత్రిక అందిస్తున్న ఎర్ర సత్యనారాయణ, గుజ్జకృష్ణ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 12,ప్రభాతవార్త:** ఈనెల 15న కాచిగూడలో జరిగే బిసిల రాష్ట్ర మహాసభలకు హాజరుకావాలని వివిధ పార్టీల నేతలను తెలంగాణ బిసి సంక్షేమసంఘం ఆహ్వానించింది. ఈమేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ, జాతీయకన్వీనర్ గుజ్జకృష్ణల ఆధ్వర్యంలోని ప్రతినిధి బృందం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, టిపిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్, విహెచ్, మల్లురవి, టిజెస్ అధ్యక్షులు కోదండరాం, టిడిపి అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, బిఎస్పీ అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్‌లను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు.

ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ మాట్లాడుతూ బిసి ముఖ్యమంత్రి అభ్యర్థిని ప్రకటించాలని, బిసిలకు అన్నిపార్టీలు 50శాతం టికెట్లు ఇవ్వాలన్న ప్రధాన డిమాండ్‌తో జరిగే ఈమహాసభల్లో అన్నిఅంశాలను చర్చించి ఎన్నికలకు భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. బిఆర్ఎస్‌లాగే బిజెపి, కాంగ్రెస్‌లు మోసం చేయాలని చూస్తే గత ఎన్నికల్లో పట్టిన గతే మళ్లీ పడతుందని హెచ్చరించారు. బిజెపి, కాంగ్రెస్, టిడిపి, బిఎస్‌పి, టిజెస్ పార్టీలు బిసిల అనుకూల చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈప్రతినిధి బృందంలో కోలాజనార్థన్, పి.సుధాకర్‌ముదిరాజ్, నందగోపాల్, వేముల రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సాఫ్ట్‌వేర్ కంపెనీలో అగ్ని ప్రమాదం

**బయటకు పరుగులు తీసిన ఉద్యోగులు**

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని ఒక సాఫ్ట్‌వేర్ కంపెనీలో అగ్ని ప్రమాదం సంభవించింది. షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో తిరుమల ఎస్టేట్‌లోని రెండో అంతస్తులో ఉన్న సామాగ్రి మొత్తం కాలిబూడిదైంది. మంటలను చూసిన ఉద్యోగులు భయంతో బయటకు పరుగులు తీశారు. ఆ ప్రాంతమంతా నల్లటి పొగలతో నిండిపోయింది. హిమాయత్‌నగర్‌లోని తెలుగు అకాడమీ ఎదురుగా ఉన్న తిరుమల ఎస్టేట్‌లోని రెండో అంతస్తులోగల క్యైడిస్ సాఫ్ట్‌వేర్ కంపెనీ కార్యాలయంలో గురువారం ఉదయం అగ్నిప్రమాదం చోటుచేసుకున్నది. ఉద్యోగులు ఒక్కసారిగా భయంతో పరుగులతో వణికిపోతు భయటపడ్డారు. ఆ బిల్డింగ్ లో ఉన్నవారు, చుట్టుపక్కలవారు భయభ్రాంతులకు గురయ్యారు. సర్వర్ రూమ్‌లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించాయి. కంప్యూటర్లు కాలిపోయాయి. ఉద్యోగులు అగ్నిమాపక కార్యాలయంకు సమాచారం అందించడంతో ఘటనా స్థలానికి చేరుకున్న రెండు ఫైర్ ఇంజన్ల సిబ్బంది మంటలను అందపులోకి తెచ్చారు. నల్లటి దట్టమైన పోగలతో నిండిన ఈ ఐదు అంతస్తుల భవనంలోని కిటికి అద్దాలను అగ్నిమాపక సిబ్బంది ధ్వంసం చేసి మంటలను అదుపు చేయవలసి వచ్చింది.




తేరుపల్లి సునందకు అవార్డు పత్రాన్ని అందిస్తున్న నల్లా రాధాకృష్ణ

## సేవరత్న నేషనల్ అవార్డుకు ఎంపికైనా తేరుపల్లి సునంద

**మెహిదీపట్నం, అక్టోబర్ 10, ప్రభాతవార్త :** కార్వాన్ నియోజకవర్గం లంగర్‌హౌస్ డివిజన్‌కు చెందిన తేరుపల్లి సునంద సేవారత్న నేషనల్ అవార్డుకు ఎంపికైంది. బహుజన సాహిత్య అకాడమి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అందజేసే అవార్డుల కార్యక్రమంలో భాగంగా-2023 సంవత్సరానికిగాను పలు రంగాల్లో సేవలందిస్తున్న తేరుపల్లి సునందను ఎంపిక చేసినట్లు బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు, అవార్డు సెలక్షన్ నేషనల్ కమిటీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆహ్వానపత్రాన్ని నగరంలోని కార్యాలయంలో ఆమెకు అందజేశారు. అనంతరం నల్లా రాధకృష్ణ మాట్లాడుతూ..ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవడం కోసం బహుజన సాహిత్య అకడమి ఆధ్వర్యంలో ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛం సంస్థలకు ఈ అవార్డులను అందజేస్తున్నామని తెలిపారు. ఈ అవార్డులకు ఎంపికైన వారికి అక్టోబర్ 15న న్యూఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 4వ నేషనల్ కన్ఫరెన్స్ సందర్భంగా సేవారత్న నేషనల్ అవార్డులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో 27 రాష్ట్రాల నుంచి సుమారుగా 1000 మంది డెలిగేట్స్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా తేరుపల్లి సునంద మాట్లాడుతూ..సేవారత్న నేషనల్ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎన్నో సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు చేస్తుండడంతోనే ఈ అవార్డు వరించిందన్నారు. కార్యక్రమంలో బహుజన సాహిత్య అకాడమి రాష్ట్ర అధ్యక్షులు యం.యం.గౌతమ్, రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయ్‌కుమారులు ఉన్నారు.

# నగరంలో ఎటుచూసినా నోట్లకట్టలే

**నగరంలో ఎటుచూసినా నోట్లకట్టలే.. ఎన్నికల కోడ్..రూ.50వేలకు మించితే..!**

**హైదరాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త**

ఎన్నికలంటే చాలు ఎవరికైనా గుర్తొచ్చేది నోట్ల కట్టలే. ఈసారి ఎన్నికలు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకం కాబట్టి డబ్బు ప్రవాహం బాగా ఉంటుందనేది అందరి అంచనా. ఎన్నికల నేపథ్యంలో నగర వ్యాప్తంగా తనిఖీల్లో భారీగా నగదు, బంగారం పట్టుబడుతోంది. తనిఖీల్లో దొరికే డబ్బు..మరి నిజంగానే ఎన్నికల ఖర్చు కోసం తీసుకెళ్తున్నదేనా అంటే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎంతో మంది తమ అవసరాల నిమిత్తమో లేక వ్యాపారాల నిమిత్తమో తీసుకెళ్తూ పట్టుబడుతున్న డబ్బే చాలా వరకు ఉంటుందనే తెలిసిన విషయమే. అయితే ప్రస్తుతం పోలీసులు పట్టుకునేది వివిధ పనులు, వ్యాపారాలు, అవసరాలు నిమిత్తం తీసుకెళ్తున్నదే అని..వాటికి ఎలాంటి ఆధారాలు ఉండకపోవడం వల్ల అవి సీజ్ చేయాల్సి వస్తుందనేది వాస్తవం. ఈ నేపథ్యంలో నగదు, బంగారం, ఇతర విలువైన వస్తువులను రవాణాచేసేటప్పుడు ఆధారాలతో సహా తీసుకెళ్లాలని అధికారులు సూచిస్తున్నారు. సరైన ఆధారాలు, పత్రాలు లేకుండా నగదు, బంగారం తరలిస్తే తప్పనిసరి కేసులు పెట్టే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. చెక్కు, డీడీ, ఆర్‌టిజిఎస్,ఆన్‌లైన్ పద్ధతుల్లో ఖాతాలోకి నగదు బదిలీ చేసుకునే వెసులుబాటు ఉన్నా..డబ్బు ఎందుకు, ఎక్కడికి తీసుకెళ్తున్నారో ప్రూఫ్‌లు సమర్పించాలి. బంగారు ఆభరణాల రవాణా విషయంలోనూ ఇవే నిబంధనలు వర్తిస్తాయని స్పష్టం చేసింది. రూ.50 వేల నగదు రవాణాకు అనుమతులు ఉన్నాయని వివరించారు. దొరికిన నగదు, బంగారం తదితరాలకు తగిన ఆధారాలు సమప్పించకుంటే ఐటీ, జీఎస్టీ, ఈడీ తదితర శాఖ అధికారులకు సమాచారం అందించి కేసు నమోదు చేస్తామన్నారు.

-రూ. 50 వేలకు వరకు మాత్రమే నగదు తీసుకెళ్లవచ్చు. ఏదైనా అదనపు మొత్తాన్ని తీసుకు వెళ్లడానికి సంబంధించిన రుజువును కలిగి ఉండాలి. వ్యాపారులు సంబంధించిన పత్రాలు, లావాదేవీ బిల్లులను కలిగి ఉండాలి. సాధారణ వ్యక్తులు తీసుకువెళితే ఆ డబ్బు ఎక్కడి నుంచి వచ్చిందో, ఎందుకు వినియోగిస్తున్నారో తెలిపేందుకు బ్యాంకు నుంచి డ్రా చేసిన పత్రాలు లేదా ఇతర అవసరమైన ఆధారాలు చూపాలి.

- రూ. 2 లక్షలకు మించిన నగదు మార్పిడిని పోలీసులు, రెవెన్యూ,ఎన్నికల అధికారులు నిశితంగా పరిశీలిస్తారు. వారికి అంత మొత్తం ఎలా వచ్చింది.?మీరు ఏమి చేయబోతున్నారు? వాళ్ల ఆధారాలు చూపించాలి. లేకుండా నగదును పోలీసులు స్వాధీనం చేసుకుంటారు. పట్టుబడిన నగదు రూ.2లక్షల నుంచి రూ.10లక్షలవరకు ఉంటే అది జిల్లా ఎన్నికల అధికారి నియమించిన కమిటీకి వెళ్తుంది.
- పోలీసులు స్వాధీనం చేసుకున్న నగదు రూ.10లక్షలు దాటితే ఆ విషయాన్ని ఆదాయపు పన్ను శాఖకు నివేదించాలి. నగదు స్వాధీనం చేసుకున్న అధికారులు బాధ్యులకు నోటీసులు జారీ చేస్తారు. వారి సమాధానాన్ని వివిధ కోణాల్లో పరిశీలించిన తర్వాత తదుపరి చర్యలు తీసుకుంటారు.
- కొత్త బంగారం,వెండి ఆభరణాలు, వస్తువులు, గిఫ్ట్ ఆర్టికల్స్, కుక్కర్లు, క్రికెట్ కిట్ల విలువ రూ. 10వేలు దాటితే వాటిని పోలీసులు జప్తు చేస్తారు. వ్యాపార అవరాల కోసం తరలిస్తున్నట్లు పత్రాలు చూపి నిరూపిస్తేనే యజమానులు వాటిని తిరిగి అప్పగిస్తారు. లేదంటే విషయం ఎన్నికల అధికారుల దాకా వెళ్తుంది.
- ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కూడా తాము ఖర్చు చేసే ప్రచారానికి, ఇతర వస్తువులకు సంబంధించిన విక్రయదారులకు రూ.10వేలకు మించి నగదు చెల్లింపులు చేయకూడదు. అంతకు మించిన చెల్లింపులను చెక్కుల ద్వారా, ఆన్‌లైన్‌లో మాత్రమే చేయాలి. అభ్యర్థి లేదా అతని ఏజెంట్ రూ.50 వేల కంటే ఎక్కువ నగదును తీసుకెళ్లకూడదు.
- ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు (రూ.50వేల లోపు), వస్తువులు(విలువ రూ.10వేలలోపు ఉన్నా) వాడినట్లు రుజువైతే పోలీసులు కేసు నమోదు చేస్తారు. బాధ్యులు ఐపిసిలోని 171 (బి) రెడ్‌విత్ 171(సి)తోపాటు ప్రజాప్రాతినిధ్య చట్టం-1951 లోని సెక్షన్ 123 కింద నమోదు చేయబడి, దర్యాప్తు చేయబడి, దర్యాప్తు చేయబడతారు. బాధ్యులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించే అవకాశం కూడా ఉంది.



## డబుల్ బెడ్‌రూం ఇండ్లలో అన్యాయం జరిగింది

**ఎడ్ల సుధాకర్‌రెడ్డి అయితేనే మాకు న్యాయం జరుగుతుంది**

**తమకు న్యాయం చేయాలంటూ బాధితుల నినాదాలు**

**హైదరాబాద్, అక్టోబరు 12,ప్రభాతవార్త:** డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో, మైనార్టీ కుట్టుమిషన్లలో ఎమ్మెల్యే కాలేరు అతని అనుచరులు అవినీతికి పాల్పడ్డారని ఇకేఇంట్లో ముగ్గురు, బిల్డింగ్‌లలో ఉన్నవారికి డబుల్‌బెడ్‌రూం ఇండ్లు వచ్చాయని పేదలకు ఇల్లులేనివారికి అన్యాయం జరిగిందని అంబర్‌పేట్ నియోజకవర్గానికి చెందిన పలువురు మహిళలు బిఆర్ఎస్ అంబర్‌పేట్ ఇంచార్జ్ ఎడ్లసుధాకర్‌రెడ్డి కార్యాలయంలో ఆయన కలిసి బోరున ఏడ్చారు. గురువారం ఛేనెంబర్ చౌరస్తాలోని ఆయన కార్యాలయంలో పలువురు భాధితులు తమకు న్యాయం చేయూలని విజ్ఞప్తి చేశారు. ఈసందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ డబుల్‌బెడ్‌రూం ఇండ్లపై ప్రభుత్వం సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి వారికి న్యాయం జరిగే వరకు కృషి చేస్తామని అక్రమార్కులపై చర్యలు తతీసుకునే విధంగా పోరాడుతానని హామీ ఇచ్చారు. కొంతమంది రెవెన్యూ జిహెచ్‌ఎంసి అధికారులు నిర్లక్ష్యంతో అవినీతి జరిగిందని వారిపైన కూడా చర్యలు తీసుకునేవిధంగా పోరాడుతానన్నారు.



బాధితులతో మాట్లాడుతున్న సుధాకర్‌రెడ్డి తదితరులు



అంబేద్కర్‌నగర్‌లో పర్యటిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత

## బిఆర్ఎస్‌కు ఓటేయండి : లాస్యనందిత

**బేగంపేట అక్టోబరు 12, ప్రభాతవార్త :** బడుగు, బలహీన వర్గాలకు భరోసా ఇస్తున్న బీఆర్ఎస్‌కు ఓటేయాలని కంటోన్మెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి లాస్యనందిత కోరారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధి లోని వార్డు 3 బాలంరాయి అంబేద్కర్ నగర్‌లో లాస్యనందిత పర్యటించారు. బోర్డు మాజీ సభ్యురాలు అనితాప్రభాకర్‌తో కలిసి ఆమె నిర్వహించిన పాదయాత్రకు మంచి స్పందన లభించింది. మొదటగా శీతల పోచమ్మ ఆలయంలో పూజల అనంతరం అంబేద్కర్‌నగర్‌లో ఆమె పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్బంగా అంబేద్కర్‌నగర్ ప్రెశిడెంట్‌గా ప్రశాంత్ ప్రమాణ స్వీకారం చేసారు. అనంతరం పాదయాత్ర చేసి ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి బీఆర్ఎస్ పార్టీకి ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకురాలు నివేదిత, సీనియర్ నాయకులు సాయికిరణ్, గజ్జెల గోపాల్, ప్రశాంత్, మహేష్, సంతోష్, శంకర్, మధుకర్, మురళియాదవ్, నిత్యానంద్, త్యాగరాజు పాల్గొన్నారు.

## బిసిలకు రాజ్యాధికారం సాధించిపెట్టడటమే లక్ష్యం




మాట్లాడుతున్న అనిల్‌కుమార్

**సైఫాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించి పెట్టడమే లక్ష్యమని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ మహాసేన ప్రకటించింది. ఈసారి రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తాము మద్దతు ఇచ్చిన పార్టీయే అధికారంలోకి వస్తుందని మహాసేన జాతీయ కమిటీ స్పష్టం చేసింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహాసేన జాతీయ అధ్యక్షుడు కొంగర అనిల్ కుమార్, తెలంగాణ, ఆ ంధ్రప్రదేశ్ రాష్ట్రాల చైర్మన్ రాంబాబు, నాయకులు బి.రఘు, ఉదయ్‌కుమార్, బెల్లం మాధవి మాట్లాడుతూ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో తమ సంస్థ విస్తరించిందని, 119 నియోజక వర్గాల్లో తమ ప్రభావం చూపిస్తామని హెచ్చరించారు. అన్ని నియోజకవర్గాల్లో తమ కమిటీలు బలోపేతంగా ఉన్నాయని, చాపకింద నీరులా విస్తరించాయని, అన్ని నియోజకవర్గాల్లోని ప్రజలు అభిప్రాయాలను తెలుసుకుని ఏ పార్టీకి మద్దతు ఇవ్వాలనే అంశంపై రెండుమూడు రోజుల్లో కోర్ కమిటీ సమావేశమై తమ మద్దతు ఏపార్టీకి ఇవ్వాలో తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో అంజలి, గాదిపాక అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ డివిజన్ కార్యకర్తల సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

**ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆధ్వర్యంలో బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎర్రగడ్డ డివిజన్ బూత్ కమిటీ సమావేశం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపినాథ్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి అందాయన్నారు. బిఆర్ఎస్‌కు జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంచుకోట అని ప్రశంసించారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ నిర్మాణం, శాశ్వత నీటి సమస్య కోసం పైపులైన్లు, పేద ప్రజల కోసం మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్, దళితుల కోసం దళితబంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, షాదీముబారక్ కళ్యాణలక్ష్మీ వంటి పథకాలను ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టారని మాగంటి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంజీవ, గంట మల్లేష్, సర్దార్, రూపేష్, శ్రీకాంత్, శ్రవణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర విద్యాలయ పాఠశాలలో బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థినీలు

**గన్‌ఫౌండ్రి, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించే విధంగా బతుకమ్మ ఉత్సవాలను నాంపల్లి కట్టెలమండి లోని ఆంధ్ర విద్యాలయ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. గురువారం పరీక్షలు పూర్తి కావడంతో ఆంధ్రవిద్యాలయ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్నారు. విద్యార్థినులు పూలతో బతుకమ్మలను తయారు చేసి పాఠశాలకు తీసుకుని వచ్చారు. బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో బంగారు బతుకమ్మ ఉయ్యాలా అంటూ విద్యార్థినీలు, ఉపాధా ్యయులు ఆడిపాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, హేమ, ప్రమీల, సునీత, జ్యోతి, ప్రియ పాల్గొన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ:ఎమ్మెల్యే

**చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** సంస్కృతి సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకలుగా నిలుస్తాయని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. గురువారం చిక్కడపల్లిలోని సెయింట్ ఆడమ్స్ స్కూల్స్ లో సెయింట్ ఆడమ్స్ హైస్కూల్ అధినేత డాక్టర్ ఎస్.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే ముఠాగోపాల్ హాజరై విద్యార్థినులతో కలిసి బతుకమ్మ ఆటపాటలతోపాటు కోలాటం ఆడారు. సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగలు నిలుస్తాయన్నారు. స్కూల్ ప్రిన్సిపాలన డాక్టర్ శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ మన సంస్కృతిని, సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేసే ఉద్దేశ్యంతో ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్, డాక్టర్ శ్రావణ్‌కుమార్

# వాయిస్ ఆఫ్ కళావేదిక 2023 అవార్డుల ప్రదానోత్సవం

**రవీంద్రభారతి, అక్టోబరు 12 ప్రభాతవార్త :** సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సాహిత్య, సాంస్కృతిక, తెలుగు సినీరంగానికి ఎనలేని సేవలందించి యువతను ప్రోత్సహించిన మహోన్నత వ్యక్తిత్వం ఆర్.వి.రమణమూర్తి అతిథులు కొనియాడారు. తండ్రి వారసత్వాన్ని కొనసాగిస్తున్న కుమార్తె భువన వర్ధమాన కళాకారులను ప్రోత్సహిస్తూ కళాసేవకు అంకితమవ్వడం అభినందనీయమని, ఆయన పేరున ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని నెలకొల్పి కళారంగాల దిగ్గజాలకు ప్రతీయేటా అందించాలని అదే ఆయనకిచ్చే నిజమైన నివాళని అభిప్రాయపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, ప్రముఖ సంస్థ కళావేదిక సంయుక్త ఆధ్వర్యంలో సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కల్చరల్ కౌన్సిల్ పూర్వ ఛైర్మన్, సినీనిర్మాత, కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు ఆర్.వి. రమణమూర్తి స్మరించుకొంటూ అతని కుమార్తె, కళావేదిక కార్యదర్శి ఆర్.భువన నిర్వాణహాల్ రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో రెండురోజుల పాటు జరిగిన ద వాయిస్ ఆఫ్ కళావేదిక సింగింగ్



దుండ్ర కుమారస్వామి, శిష్యులను సత్కరిస్తున్న కృష్ణమోహన్‌రావు తదితరులు

ఛాలెంజ్ పోటీలు నేటితో విజయవంతంగా ముగిశాయి. ఆర్.వి.రమణమూర్తి నిర్మించిన అభినందన, నీరాజనం, సాయిమహిమ సినిమాల్లోని పాటల ఆలాపనలో జరిగిన ఈ పోటీల్లో మొత్తం 200 మంది గాయనీగాయకులు ఉత్సాహంతో పాల్గొని ఆహుతులకు, న్యాయనిర్ణేతలకు వీనులవిందుచేసి ఆయా సినిమాల సన్నివేశాలను కళ్లముందు కదలాడినట్లు దిగ్భ్రాంతికి గురిచేసి ప్రతిభను చాటుకున్నారు. సింగింగ్ ఛాలెంజ్‌లో పాల్గొన్న గాయకులను, వారి గురువులను ఘనంగా సత్కరించారు.



సమస్యలు తెలుసుకుంటున్న బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య నందిత తదితరులు

## ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించాలి : లాస్య సాయన్న

**కంటోన్మెంట్, అకో ్టబర్ 12 ప్రభాతవార్త:** సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలోనే ఆదర్శంగా నిలిచాయని కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి లాస్య సాయన్న తెలిపారు. గురువారం 6వ వార్డులోని జవహర్ రైల్ కాలనీ, జూపిటర్ కాలనీ ప్రాంతాల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్‌ను గెలిపించేందుకు కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు పాండు యాదవ్, కాలనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అద్భుతంగా సాగిన సాలూరు-అక్కినేని గానవిభావరి

**చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** శోభా కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రసాలూరు సాలూరి జయంతి, అక్కినేని శతజయంతి ఉత్సవ సంబరాలు కార్యక్రమం చిక్కడపల్లి శ్రీత్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో నిర్వాహక సంస్థ అధినేత్రి, ప్రముఖ గాయనీ, వ్యాఖ్యాత్రి శోభారాణి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా 'పాట పాడుమా కృష్ణా పలుకు తేనెలొలుకునటుల' పేరుతో సాలూరు-అక్కినేని పాటలను శోభారాణి సమర్పణలో గాయనీగాయకులు శ్రీకాంత్, వెంకటరావు, చంద్రశేఖర్, రవికుమార్, రాజేంద్రప్రసాద్, మల్లాది శ్రీనివాస్, దుర్గాసౌజన్య, శ్యామల, ఉషశ్రీ, లక్ష్మి, లలిత, జలజ, కృష్ణజ్యోత్స్న, వసుధశ్రీ తదితరులు అద్భుతంగా గానం చేశారు. కార్యక్రమానికి కరవొకె సహకారాన్ని నిర్మాత సురేశ్ అందించారు.

## దేశంలో మూలవాసులు అన్నిరంగాల్లో సమాన అవకాశాలను కోల్పోతున్నారు

**-భారత్‌ముక్తిమోర్చ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ విలాస్ కరత్**




మాట్లాడుతున్న విలాస్ కరత్

**చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** దేశంలో మూలవాసులు అన్నిరంగాల్లో సమాన అవకాశాలను కోల్పోతున్నారని భారత్‌ముక్తిమోర్చ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రొఫెసర్ విలాస్ కరత్ ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా అన్నిరంగాల్లోన తీవ్రమైన వెనుకబాటు తనానికి గురవుతున్నారని అన్నారు. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో భారత్‌ముక్తిమోర్చ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిఎన్ఎ-2021 డియాక్సిరిబోన్యూక్లిక్ ఆసిడ్ అంశంపై సదస్సు జరిగింది. ప్రొఫెసర్ విలాస్ కరత్ మాట్లాడుతూ దేశంలో అగ్రవర్ణాలుగా చెలమాణి అవుతూ రాజకీయ, సామాజిక రంగాలను తమ గుత్తాదిపత్యంలోకి తీసుకున్న బ్రాహ్మణులు యురేషియా దేశానికి చెందిన సంతతివారని, 4500 ఏళ్లనాటి ఓ మహిళ పార్థివ దేహానికి చెందిన ఎముకలను 30దేశాలకు చెందిన పరిశోధకులు పరిశోధనలు సాగించారని, హరియాణలో జరిగిన ఈ పరిశోధనలో బ్రాహ్మణులు యురేషియా దేశానికి చెందినవారని తేల్చినట్లు వివరించారు. ఈ నివేదికను బహిర్గతం కాకుండా కేంద్రం అడ్డుపడుతోందన్నారు. దేశంలోని బ్రాహ్మణవర్గం 67.43 కులాలను సృష్టించి, ప్రజలకు కుల, మతాల మధ్య చిచ్చు పెడుతోందని, ఈ కులాలను నాలుగువర్ణాలుగా విభజించి లబ్దిపొందుతున్నారని, ఈ కారణాలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన వారంతా నష్టపోతున్నారన్నారు. సమావేశంలో గిరిజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు దాస్‌రామ్‌నాయక్, ముక్తిమోర్చ జాతీయ ప్రతినిధి వలిగి ప్రభాకర్, డాక్టర్ రఫి, డాక్టర్ రఫీ, డాక్టర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## షేక్‌పేట్ డివిజన్‌లో జూటూరు కీర్తిరెడ్డి పాదయాత్ర..



స్థానికులతో మాట్లాడుతున్న జూటూరు కీర్తిరెడ్డి

**ఫిల్మ్‌నగర్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని షేక్‌పేట్ డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ నాయకులతో కలిసి బుధవారం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలు జూటూరు కీర్తిరెడ్డి గడప గడపకు తిరుగుతూ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. తెలంగాణలో కుటుంబ పాలనకు స్వస్తి పలకాలనీ, రాబోయే ఎన్నికల్లో కమలం గుర్తుకు ఓటేయాలని, బీజెపి ప్రభుత్వం ఏర్పాటుకు సహకరించాలని జూటూరు కీర్తిరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజెపి షేక్‌పేట్ డివిజన్ నాయకులు శివకుమార్, వినాయక్ రాజ్, అరుణ్ కుమార్, సుమలత, శంకర్, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీసుల సేవలు అభినందనీయం

**పద్మశాలికాలనీ వాసులు**

**ధర్నాచౌక్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** పోలీసులు ప్రజల రక్షణ కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని పద్మశాలి కాలనీ వాసులు కొనియాడారు. గురువారం ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ జహంగీర్ యాదవ్‌ను వారు ఘనంగా సత్కరించారు. ఇటీవల ఒక చిన్న బాబుని అతి కిరాతకంగా హత్య చేసి, హత్యను ప్రమాదంగా సృష్టించే ప్రయత్నం చేసినప్పటికీ, సీఐ నేతృత్వంలో ముషీరాబాద్ పోలీసులు చాకచక్యంగా అది ప్రమాదం కాదు, హత్యేనని ఋజువుచేసి, నేరస్థునికి యావజ్జీవ కఠిన కారాగార శిక్ష పడటం, అదే విధంగా ఒక బాలికపై అత్యాచార ప్రయత్నం చేసిన కామాంధుడిని పట్టుకుని, మూడు సంవత్సరాల శిక్ష పడటంలో కీలకపాత్ర పోషించిన సీఐని వారు అభినందించారు. ఇటీవల ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సుందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి ఆర్.ఆంజనేయులు పాల్గొన్నారు.



నార్సింగి మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న కార్మికులు, కౌన్సిలర్లు

## స్వచ్ఛ ఆటో కార్మికులకు న్యాయం చేయాలి

**నార్సింగి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** దశాబ్దం కాలం నుంచి చెత్త ఎత్తుతున్న కార్మికులకు న్యాయం చేయాలని కోరుతూ గురువారం చెత్త ఆటో కార్మికులు, కోకాపేట కౌన్సిలర్లు జి.శివారెడ్డి, విజయ్‌బాబులు నార్సింగి మున్సిపల్ కమీషనర్ సురేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 15.సంవత్సరాల నుంచి చెత్త కార్మికులు ఇంటింటికి తిరిగి రిక్షాల ద్వారా చెత్తను సేకరించి, డంపింగ్ యార్డుకు తరలించారని, ఇప్పుడు గేటెడ్ కమ్యూనిటీలలో పాత వారికి కాకుండా కొత్త వారికి చెత్త ఎత్తేందుకు అవకాశం కల్పించడం తగదన్నారు. గేటెడ్ కమ్యూనిటీలలో టెండర్ల ద్వారా చెత్త సేకరణ ఆటోలను నియమించాలన్న ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకొని, పాత చెత్త కార్మికుల చేతనే చెత్తను ఎత్తించి వారికి న్యాయం చేయాలని కమీషనర్‌ను కోరినట్లు వివరించారు. వీరిచ్చిన వినతిపత్రంను స్వీకరించిన కమీషనర్ స్పందిస్తూ ఈ విషయంను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని, మీకు న్యాయం జరిగేలా నావంతు కృషి చేస్తానని కమీషనర్ హామీనిచ్చారని నాయకులు, కార్మికులు తెలిపారు.

## విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవాలి : రమణకుమార్

**చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** విద్యార్థులు ఆర్థిక క్రమశిక్షణను అలవర్చుకోవడంతోపాటు మేలకువలను నేర్చుకోవాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి పి.వి.రమణకుమార్ సూచించారు. బుధవారం బాగ్‌లింగంపల్లి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కళాశాలలోని సెమినార్‌లో 'పవర్ హవర్' అంశంపై ప్యానల్ డిస్కషన్ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం పివి.రమణకుమార్ మాట్లాడారు. ప్యానల్ డిస్కషన్‌వల్ల మేనేజ్‌మెంట్ విద్యార్థులకు భవిష్యత్తులో ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఐసిఐసిఐ ఎపి అండ్ టిఎస్ సెక్యూరిటీ హెడ్ రోహిత్ గాద్యాన్, బ్రాంచ్ హెడ్ పామాంజనేయులు, రీజనల్ మేనేజర్ లాహిత్యాలు ప్యానల్ డిస్కషన్‌లో సెక్యూరిటీస్, స్టాక్, డీమ్యాట్ అకౌంట్స్, మ్యూచువల్ ఫండ్స్, ఎస్ఐపీ పెట్టుబడులు ఏ విధంగా పెట్టాలి, మధుపరులకు తక్కువ వ్యవధిలో ఎక్కువ లాభాలు ఎలా చేకూరాలన్న అంశంపై వివరాణత్మకంగా తమ అనుభవాలను వివరించారు. అనంతరం విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానలిచ్చారు. కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ అధికారి చాగంటి శ్రీనివాస్, మేనేజ్‌మెంట్ కళాశాల ప్రిన్సిపాలన డాక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు కృషి : కౌన్సిలర్

**నార్సింగి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** కోకాపేట్‌లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు కృషి చేస్తున్నానని కౌన్సిలర్ గంగిడి శివకుమార్ పేర్కొన్నారు. గురువారం పాఠశాలలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు కోసం రూ.20 వేల చెక్కును ఆయన అందజేశారు. ఈ సందర్భంగా శివారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే చదువుకుంటున్నారని, అలాంటివారికి సమాజంలో ఆర్థికంగా స్థిరపడ్డవాళ్లు చేయూతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగ్‌లు, కంపాస్‌లు, షూస్‌లు అందించేందుకు ముందుకు రావాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు ఆర్ఓ ప్లాంట్ ద్వారా స్వచ్ఛమైన మంచినీటిని అందించాలన్న నా సంకల్పానికి కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ ప్రతినిధులు కలిసి రావడం సంతోషంగా ఉందని శివారెడ్డి తెలిపారు. కౌన్సిలర్ శివారెడ్డి ఆర్థిక సహాయం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భువన విజయం పాఠశాల సిబ్బందికి ఆర్థిక చేయూత..

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** కెపిహెచ్‌బి కాలనీలోని భువన విజయం పాఠశాల సిబ్బందికి శ్రీరంగం ఫౌండేషన్ ఆర్థిక చేయూత అందించింది. కూకట్‌పల్లి నియోజకవర్గం కెపిహెచ్‌బి కాలనీలోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజకుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు, పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా.సత్యంశ్రీరంగంని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం సెప్టెంబర్ నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతుల మీదుగా పాఠశాలలో గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సుబ్రమణ్య స్వామి ఆలయ ఈఓగా అరుణకుమారి



ఈఓను సన్మానిస్తున్న ఆలయ పాలక మండలి చైర్మన్ సంతోష్‌యాదవ్

**కంటోన్మెంట్, అకో ్టబర్ 12 ప్రభాతవార్త:** వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీ సుబ్రమణ్య స్వామి దేవాలయం ఆలయ ఈఓగా యు.అరుణ కుమారి గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు అలయ చైర్మన్ సి.సంతోష్ యాదవ్, ధర్మకర్తలు పద్మజా, వేణుచారి, చొల్లేటి రమేశ్, గుజ నాగేందర్ యాదవ్, నర్సింహ్మా, భాస్కర్‌లు పాల్గొని ఆలయ ఈఓకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు.

## బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవాలి:

**కార్పొరేటర్ కొంతం దీపిక**

**అడ్డగుట్ట, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మహిళలు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక సూచించారు. గురువారం ఆమె డివిజన్‌లోని పలు కాలనీల్లో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బస్తీల్లో రోడ్డు ప్యాచ్ వర్కులను చేపట్టాలని, వీధి దీపాలు సక్రమంగా వెలిగేటట్లు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



మహిళలతో సమావేశమైన కార్పొరేటర్ కొంతం దీపిక



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన శ్రీగణేష్ తదితరులు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కంటోన్మెంట్ నేత శ్రీగణేష్

**కంటోన్మెంట్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో మంచి పట్టు సాధించిన ప్రజా నాయకుడు, ఎన్.శ్రీగణేష్ గురువారం టీపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గత 15 సంవత ్సరాల నుంచి కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎస్.జి.ఎఫ్. సంస్థ పేరుతో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాడు. బిఆర్ఎస్ నుంచి టికెట్ ఆశించిన శ్రీగణేష్‌కు కంటోన్మెంట్ అసెంబ్లీ టికెట్ ఖరారు కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వారు ఆయన తెలిపారు.

## తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ ఆవిర్భావం

**సైఫాబాద్, అక్టోబరు 12 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఐక్యంగా పోటీ చేసేందుకు పది రాజకీయ పార్టీలు కలిసి 'తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్' ఆవిర్భావం జరిగింది. ఈ ఎన్నికల్లో సమైక్యాంధ్ర పార్టీ, ఆదార్‌పార్టీ ఇతర పార్టీలతో కలిసి వచ్చే ఎన్నికల్లో 50 అసెంబ్లీ నియోజకవర్గాలో పోటీ చేస్తున్నామని సమైక్యాంధ్ర పార్టీ జాతీయ అధ్యక్షుడు గొంటి కుమార్‌చౌదరియాదవ్ తెలిపారు. తమ ఫ్రంట్ ఎన్నికల గుర్తు 'రోటి మేకర్' అని త్వరలో పోటీ చేసే 50 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామన్నారు.

## బాలానందంట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతిభాపాటల పోటీలు

**చిక్కడపల్లి, అక్టోబరు 12 ప్రభాతవార్త:** బాలానందంట్రస్ట్ ఆధ్వర్యంలో 84వ వార్షికోత్సవం సందర్బంగా నవంబరు 5వ తేదీ నుంచి డిసెంబరు 25వ తేదీ వరకు జంటనగరాల బాలబాలికలకు వివిధ అంశాలపై ప్రతిభాపాటల పోటలు నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ వివరించింది. నారాయణగూడలోని ట్రస్ట్ ఆవరణలో జరిగే ఈ కార్యక్రమాలకు సంబంధించి ఇతర వివరాలకు 04027561443 ద్వారా ఇతర వివరాలు పొందవచ్చన్నారు. నర్సరీ నుంచి 9వ తరగతి చదువుతున్న బాలబాలికలు ఈ పోటీలలో పాల్గొనడానికి అర్హులు అని అన్నారు. విచిత్రవేషధారణ, నీతిపద్యాలు, భక్తి గీతాలు, లలిత గీతాలు, సినిమా పాటలు, కర్ణాటక సంగీతం, రామదాసు కీర్తనలు, అన్నమాచార్య కీర్తనలు, చిత్రలేఖనం, కూచిపూడి నృత్యం తదితర అంశాలలో పోటీలుంటాయన్నారు. పోటీలలో గెలుపొందినవారికి 2024 ఫిబ్రవరిలో జరిగే బాలానందం వార్షికోత్సవంలో బహుమతులు అందజేస్తారు.

## విద్యార్థులకు బూట్లు పంపిణీ

**బేగంపేట అక్టోబరు 12, ప్రభాతవార్త :** రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని నల్లగుట్ట ప్రభుత్వ ప్రాథమిక డిజిటల్ పాఠశాల అభివృద్ధికి దాతలు చేస్తున్న సహకారాన్ని ఎప్పటికీ మరచిపోలేమని ప్రధానోపాధ్యాయులు చిన్నాబత్తిని శౌరి అన్నారు. గురువారం పాఠశాలలో సనాతన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మేనేజింగ్ ట్రస్టీ ఎస్వీ సుబ్రమణ్యం సతీమణి పద్మశ్రీ సంస్మరణార్థం 350మంది విద్యార్థులకు ఉచితంగా బూట్లను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మంచు కొండ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డిజిటల్ తరగతి గదులు, ఫర్నీచర్, పుస్తకాలు తదితర సామాగ్రి అందించి ఎంతో సహకరించారని ఈ సందర్భంగా గుర్తు చేసారు. ఇప్పుడు సనాతన్ ట్రస్ట్ పేద పిల్లలకు బూట్లు ఇవ్వడం మరెంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ సుబ్రమణ్యం, సందెపూడి సత్యనారాయణ, డాక్టర్ బాలా త్రిపుర సుందరి, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తా

**ఆర్‌టిఐ రాష్ట్ర అధ్యక్షుడు బొట్టు ప్రభాకర్**




బొట్టు ప్రభాకర్‌ను సన్మానిస్తున్న కంటోన్మెంట్ ప్రతినిధులు

**కంటోన్మెంట్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** ఆర్‌టీఐ వల్ల కలిగే ప్రయోజనాలను సామాన్య ప్రజలకు సమాచార హక్కు చట్టంపై ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలంగాణ రాష్ట్ర ఆర్‌టీఐ అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు. ఆర్‌టీఐ అధ్యక్షునిగా బొట్టు ప్రభాకర్ నియమితులైన సందర్భంగా గురువారం కంటోన్మెంట్ పికెట్ పార్కులో ప్రభాకర్‌ను అభిమానులు, కార్యకర్తలు, శాలువకప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో జరుగుతున్న అవినీతి అక్రమాలను వెలికి తీయడంతో పాటు సామాన్య ప్రజలకు న్యాయం జరిగే విధంగా కృషి చేసేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గుర్రాల శ్రీనివాస్, గంధం దయామని, వెంకట్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, సత్య నారాయణ, ఇటుక గోపి, వేణుగోపాల్, బేగంపేట శ్రీనివాస్ పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ లక్ష్మీనారాయణ

# ఇద్దరు చైన్ స్నాచర్లు అరెస్ట్

**నార్సింగి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** అర్ధరాత్రి కాలకృత్యాలు తీర్చుకునేందుకు వచ్చిన వృద్ధుడి మెడలో నుంచి బంగారు గొలుసు లాక్కెళ్లిన ఇద్దరు దుండగులను గురువారం పోలీసులు రిమాండ్‌కు తరలించారు. వీరి నుంచి 2 తులాల బంగారు గొలుసు, ఒక ద్విచక్రవాహనం, ఒక మొబైల్ ఫోన్‌లను స్వాధీ నం చేసుకున్నట్లు ఏసీపీ లక్ష్మీనారాయణ వివరిం చారు. నార్సింగి పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఏసీపీ చైన్ స్నాచర్ల అరెస్టు వివరాలను వెల్లడించారు. ఏసీపీ తెలిపిన వివరాల ప్రకారం...గండిపేటమండలం నార్సింగి గ్రామానికి చెందిన అంజయ్య (63) ఈ నెల 10వ తేదీ అర్ధరాత్రి మూత్ర విసర్జనకు ఇంటి బయటకు వచ్చాడు. అదే సమయంలో ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వచ్చి తాగు నీరు ఎక్కడ లభిస్తుందని మాటలు కలిపి, అతడి మెడలోని 2 తులాల బంగారు గొలుసును లాక్కెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన నార్సింగి క్రైమ్‌టీం సీసీ కెమెరాల ఫుటేజీ ఆధారంగా నిందితులను పట్టుకునేందుకు ముందుకు కదిలారు. ఈ నెల 11వ తేదీన హైదర్షా కోట్‌లో అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులు తచ్చాడు తున్నారని క్రైమ్‌టీంకు సమాచారం అందింది. వెంటనే అక్కడికెళ్లి ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి నేరచరిత్ర వెలుగు చూసింది. రాజేంద్రనగర్ ఎం.ఎం.పహాడ్ ప్రాంతానికి చెందిన సయ్యద్ అమీర్ కుమారుడైన సయ్యద్ అబ్బాస్ అలియాస్ మెహబ్ అలియాస్ సయ్యద్ బ్రాండ్(22), అలాగే మియాపూర్ హఫీజ్‌పేట్ ప్రాంతానికి చెం దిన వినాయక్‌రెడ్డి(22)లు పాత నేరస్థులుగా పోలీ సుల విచారణలో తేలింది. అబ్బాస్‌పై అత్తాపూర్ పీఎస్‌లో రౌడీషీట్‌తోపాటు ఒక హత్య, మరో హత్యాయత్నం, 2 ఇళ్లల్లో చోరీలు, 3 చైన్‌స్నాచింగ్ కేసులున్నాయి. అలాగే వినాయక్‌రెడ్డిపై రెండు ఇళ్ల ల్లో చోరీలు, 4 సెల్ పోన్ దొంగతనం కేసులు న్నాయి. వీరిని రిమాండ్‌కు తరలించి, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఏసీపీ లక్ష్మీనారాయణ వివరించారు. నిందితులను పట్టుకోవడంలో శ్రమించిన క్రైమ్ టీం సభ్యులకు అధికారులు రివార్డులు అందజేశారు. సమావేశంలో ఇన్‌స్పెక్టర్ శివకుమార్, డిఐ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## నేడు పిఆర్‌టియు జిల్లాశాఖ సర్వసభ్య సమావేశం

**సిద్దిపేట రూరల్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** పిఆర్‌టియు జిల్లా శాఖ సర్వసభ్య సమావేశం ఈనెల 13న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని కొండాభూదేవి గార్డెన్‌లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి మల్లుగారి ఇంద్రసేనారెడ్డిలు తెలిపారు. గురువారం వారు విలేకరులతో మాట్లాడారు. సమావేశానికి ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, రాష్ట్ర శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావుల హాజరవుతున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులతో పాటు రాష్ట్ర బాధ్యులు, ప్రాథమిక సభ్యులు సర్వసభ్య సమావేశానికి హాజరుకావాలన్నారు. పదోన్నతులు బదిలీలు తదితర అంశాలపై జిల్లా శాఖ తీర్మాణాలు చేస్తుందన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మిరుదొడ్డి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన కుమార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా గురువారం బాధిత కుటుంబాన్ని ఉప సర్పంచ్ గురక పరుశరాములు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాధితకుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబాన్ని అదుకోవాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్తులు బోయిని వెంకట్, మురళి, స్వామి, అశోక్, పిట్ల జగన్, పురంశెట్టి శ్రీనివాస్, బైరవచారి, కానుగంటి భానుచందర్, ప్రవీణ్, కుమ్మరి స్వామి, శేఖర్, యాదగిరి, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలి



పట్టు రైతుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం సిద్దిపేట జిల్లా పట్టు రైతుల సంఘం అధ్వర్యంలో రైతులు హైదారాబాద్‌లోని రాష్ట్ర పట్టు పరిశ్రమశాఖ కార్యాయలంలో జాయింట్ డైరెక్టర్ లతకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ 2018 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న ఇన్సెంటివ్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. తిరుమలగిరి, జనగామ మార్కెట్‌లో రైతులు అమ్మిన రోజు డబ్బులు ఇవ్వకుండా 15 నుంచి నెల రోజుల వరకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. పట్టుగూళ్ల అమ్మిన రోజే రైతులకు మార్కెట్‌లో డబ్బులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పట్టుపురుగులకు వినియోగించే మందులను, పరికరాలను సబ్సీడిపై రైతులకు ఎప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతుల సమస్యలపై జాయింట్ డైరెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పట్టు రైతుల సంఘం అధ్యక్షులు పెద్దోళ్ల ఐలయ్య, ఉపాధ్యక్షులు పిఎస్ యాదగిరి, సహాయ కార్యదర్శి దేవయ్య, కోశాధికారి రాగుల రాజు, కార్యవర్గ సభ్యులు బొగ్గుల నరసింహులు, అంజనేయులు, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మల్లన్న హుండీ ఆదాయం రూ.65,18, 785



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున సా ్వమి దేవాలయం 62 రోజుల హుండీ అదాయాన్ని గురువారం అలయ అవరణలో లెక్కించారు. రూ.65, 18,785 నగదు, 25 గ్రాముల బంగారం, 4,500 గ్రాముల వెండి, వెయ్యి కిలలో బియ్యం, 11 విదేశీనోట్లు వచ్చినట్లు అలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఇవో బాలాజీ, ఏఈవో అంజయ్య, ప్రధాన అర్చకులు మల్లికార్జున్, అధికారులు నీల శేఖర్, అర్చక బృందం సభ్యులు, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన యువకులకు సన్మానం

**గజ్వేల్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం గిరిపల్లి గ్రామానికి చెందిన పిట్ల భానుప్రసాద్, వీరారెడ్డిపల్లికి చెందిన పాపని కీర్తికుమార్‌లు ఆర్మీ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఈ విషయం తెలుసుకున్న గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య ఆర్మీ ఉద్యోగానికి ఎంపికైన యువకులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ మండలం నుండి ఆర్మీ ఉద్యోగానికి ఎంపిక కావడం అభినందనీయమన్నారు. ఎంపికైన వారు 7 నెలల్లో శిక్షణ పూర్తి చేసుకొని ఉద్యోగంలో చేరడం మంచి పరిణామమన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ పట్టణ ఉపాధ్యక్షుడు ఎల్లేశం, 3వ వార్డు అధ్యక్షుడు శ్రీరాం మల్లేశం, యూత్ అధ్యక్షుడు కాటు కళ్యాణ్, ఉడుగుల గణేష్, రొట్టెల రవి, మాధరమైన కార్తిక్, మర్కంటి హరీష్, పూదరి శ్రీకాంత్, దువ్వల నరేష్, మొగుళ్ళ రాజు తదితరులు పాల్గొన్నారు.

## బండాప్రకాష్‌పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నాం

### తెలంగాణ ముదిరాజ్ మహాసభ



సమావేశంలో మాట్లాడుతున్న గుండ్లపల్లి శ్రీనివాస్, అల్లుడు జగన్ తదితరులు

**హైదరాబాద్, అక్టోబరు 12, ప్రభాతవార్త:** నేటి ప్రజాస్వామ్య దేశంలో రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసి గెలవడమంటే అంత సులువు కాదని అటువంటిది తమ నాయకుని పట్ల చిలువలు, పలువలువగా మాట్లాడినా ..లంగాణ ముదిరాజ్ మహాసభ జోలికివచ్చినా ఊరుకునేది లేదని మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ ముదిరాజ్ హెచ్చరించారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల అభివృద్ధిని కాంక్షించే ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాశ్ ముదిరాజ్‌ను వ్యక్తిగతంగా దూషిస్తే క్షమించేది లేదన్నారు. ఇటీవల పరేడ్‌గ్రౌండ్‌లో ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో జరిగిన సమావవేశంలో బండా ప్రకాశ్‌పై కొంతమంది చేసిన అనుచిత వ్యాఖ్యల్ని ఖండిస్తూ ఒకపార్టీ కొరకు జరిగే సమావేశం లా కాకుండా ముదిరాజ్ కులస్తులకు అన్నిపార్టీల్లో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని పార్టీలల్లో ఉన్న ముదిరాజ్ నాయకులు వీలైతే తమ తమ పార్టీలలో ముదిరాజ్‌లకు బిఫామ్‌లు ఇప్పించే ప్రయత్నం చేయాలని కానీ మిగతా పార్టీల్లోని ముదిరాజ్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ముదిరాజ్ కులస్తుల అభివృద్ధికి తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఎప్పటికీ పోరాటం చేస్తునే ఉంటుందని స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో అల్లుడు జగన్ ముదిరాజ్, మోర రవికాంత్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## బాల బతుకమ్మ ఫుల్ సాంగ్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్సీ కవిత

**కెపిహెచ్‌బి కాలనీ, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

కూకట్‌పల్లి సాయిలేఖ్య సమర్పిస్తున్న బాల బతుకమ్మ ఫుల్ సాంగ్‌ను ఎమ్మెల్సీ కవిత గురువారం ఆవిష్కరించారు. అదేవిధంగా తెలంగాణ ఫిలిం డెవలప్‌మెంట్ చైర్‌పర్సన్ గొట్టిముక్కల పాండురంగారావు శ్రీ సాయి అలేఖ్య వ్యవస్థాపకులు అరుణ ఉదదృష్ట సమక్షంలో కవిత చేతుల మీదుగా బాల బతుకమ్మ ఫుల్ సాంగ్ సీడీని ఆవిష్కరించారు. మరో 24 గంటల్లో ఫుల్ సాంగ్ సాయి అలేఖ్య యూట్యూబ్ చానల్‌లో ప్రజెంట్ చేయబోతున్నామని అందరూ కూడా చిన్నారులను ఆశీర్వదిస్తారని కోరుకుంటున్నానని అరుణ ఉపదృష్ట పేర్కొన్నారు.

## మంత్రి తలసానికి సంపూర్ణ మద్దతు : సిక్కు సొసైటీ ప్రతినిధులు

**అడ్డగుట్ట, అక్టో బర్ 12 ప్రభాతవార్త :** నిరంతరం ప్రజల మధ్య ఉంటూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను సనత్ నగర్ నియోజకవర్గంలో బారీ మెజార్టీతో గెలిపించుకుంటా మని అమీర్‌పేట సిక్కు సొసైటీ ప్రతినిధులు తెలిపారు. గురువారం సిక్కు సొసైటీ ప్రతినిధులు మారేడ్‌పల్లిలోని తన నివాసంలో సిక్కు ప్రతినిధులు కలిసి అభినందనలు తెలియజేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో సిక్కు ప్రతినిధులంతా తలసాని గెలుపు కోసం నిరంతరం పాటుపడుతామని మంత్రి తలసానికి హామీ ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో మాజీ కార్పోరేటర్ శేషుకుమారి, సిక్కు ప్రతినిధులు కుల్వంత్ సింగ్, సురేందర్ సింగ్, అనంజిత్ కౌర్, జోగేందర్ సింగ్, బల్విందర్ సింగ్, చరణ్ జిత్ సింగ్, దర్శన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల సేవలు అభినందనీయం : పద్మశాలికాలనీ వాసులు

**ధర్నాచౌక్, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** పోలీసులు ప్రజల రక్షణ కోసం చేస్తున్న సేవలు అభినందనీయమని పద్మశాలి కాలనీ వాసులు కొనియాడారు. గురువారం ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ జహంగీర్ యాదవ్‌ను వారు ఘనంగా సత్కరించారు. ఇటీవల ఒక చిన్న బాబుని అతి కిరాతకంగా హత్య చేసి, హత్యను ప్రమాదంగా సృష్టించే ప్రయత్నం చేసినప్పటికీ, సీఐ నేతృత్వంలో ముషీరాబాద్ పోలీసులు చాకచక్యంగా అది ప్రమాదం కాదు, హత్యేనని ఋజువుచేసి, నేరస్థునికి యావజ్జీవ కఠిన కారగార శిక్ష పడటం, అదే విధంగా ఒక బాలికపై అత్యాచార ప్రయత్నం చేసిన కామాంధుడిని పట్టుకుని, మూడు సంవత్సరాల శిక్ష పడటంలో కీలకపాత్ర పోషించిన సీఐని వారు అభినందించారు. ఇటీవల ముషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకోవటం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు సుందర్ పటేల్, ప్రధాన కార్యదర్శి ఆర్.ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి ప్రయాణికులకు దసరా పండుగ శుభవార్త

**అఫ్జల్‌గంజ్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** దసర, దీపావళి, క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగలకు ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణికులకు, తమతోపాటు తీసుకు వచ్చే లగేజ్ ఫేర్ 20 శాతం డిసౌ ్కంట్ ఇస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.పురుషోత్తమ్ నాయక్ తెలిపారు. అక్టోబర్ 2023 నుంచి వచ్చే ఏడాది మార్చి 31తేది వరకు ప్రయాణికులు ఈ అవకాశం పొందవచ్చు నన్నారు. ప్రయాణికులందరు ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణించి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవచ్చునన్నారు.

**-ఆర్‌టిసి బస్సులో ప్రయాణించండి..11లక్షల నగదు బహుమతులను గెల్చుకొండి...**

దసరా పండుగ సందర్భంగా టిఆర్‌ఎస్‌టిసి బస్సుల్లో సొంతూళ్లకు వేళ్లే ప్రయాణికులు 11లక్షల నగదు బహుమతులను గెలుపొందే అవకాశాని ్న కల్పించినట్లు రంగారెడ్డి రీజినల్ మేనేజర్ ఎ.శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. టిఎస్‌ఆర్‌టిసి దీని కోసం ప్రయాణం తర్వాత టిక్కెట్ వెనకాల తమ పూర్తి పేరు, ఫోన్‌నెంబర్ వ్రాసి బస్టాండ్‌లలో ఏర్పాటు చేసిన డ్రాప్ బాకు ్సలలో వేయాలని కోరారు. ఈనెల 21వ తేదినుంచి 23వ తేది వరకు, తిరిగి 25వ తేది నుండి 30 తేది వరకు టిఎస్‌ఆర్‌టిసి బస్సుల్లో ప్రయాణికులు వారందరూ ఈ లక్కి డ్రాలో పాల్గొనడానికి అర్హులన్నారు. పురుషులకు, మహిళలకు వేర్వేరుగా డ్రాప్ బాక్స్‌లను ఏర్పాటు చేయడానికి ప్రతి రీజియన్‌లో లక్కిడ్రా నిర్వహించి 10మంది చొప్పున విజేతలను ఎంపిక చేస్తారన్నారు. 11 రీజియన్‌లలో కలిసి 110 విజేతలను ఎంపిక చేసి, మొత్తం 110 మందికి ఒక్కొక్కరికి 900 రూపాయల చొపు ్పన బహుమతులను అందచేస్తామన్నారు. ఆయా తేదిలలో ముందస్తు రిజర్వేషన్ చేసుకున్న ప్రయాణికులు కూడా ఈ లక్కిడ్రాకి అర్హులన్నారు. కాగా దసరా పండుగకు తమ సొంత గ్రామాలకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం 5265 బస్సులను ఈ నెల 13వ తేది నుంచి 24వ తేది వరకు అందుబాటులో ఉంచుతున్నట్లు చెప్పారు.

## అభివృద్ధిలో మాకు ఎవరూ సాటిరారు..

**జీడిమెట్ల, అక్టోబర్ 12, ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని తెలుగు తల్లి కాలనీకి చెందిన బీజెపి పార్టీ సీనియర్ తెలంగాణ గద్దర్ అని పేరుగాంచిన జన నాట్య మండలి కళాకారుడు శ్రీనివాస్ గౌడ్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే కెపి వివేకానంద్ చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులవుతూ తన అనుచరులతో కలిసి బుధవారం గులాబీ గూటికి చేరారు. బిఆర్‌ఎస్ పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే వారిని సగౌరవంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, రాధాకృష్ణ, కృష్ణగౌడ్, దేవాగౌడ్, అర్జున్‌గౌడ్, కళాకారులు బుర్రకంట రవి కుమార్ గౌడ్, మురళిగౌడ్, జయన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెన్నెలగడ్డ చెరువు సంరక్షణలో ఎమ్మెల్యే

**పేట్‌బషీరాబాద్, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని వెన్నెలగడ్డ చెరువు వద్ద సుచిత్ర అకాడమీ వారు నిర్వహించిన చెరువుల సంరక్షణ కార్యక్రమంలో బుధవారం ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పాల్గొన్నారు. చెరువులను ఎలా సంరక్షించాలి అనే నేపథ్యంలో విద్యార్థులు నాటకాలు పాటలు పాటల రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువుల సంరక్షణ అందరి బాధ్యత, చెరువు అభివృద్ధికి కృషి చేస్తూ సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులను చేపడుతున్న విద్యార్థులకు అభినందనలు తెలుపుతూ రాబోయే రోజుల్లో వెన్నెలగడ్డ చెరువును ట్యాంకుబండకు ధీటుగా ఆహ్లాదకర ప్రాంతంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుచిత్ర అకాడమీ ఫౌండర్ అండ్ డైరెక్టర్ ప్రవీణ్‌రాజు, ప్రిన్సిపాల్ దీపాకపూర్, బిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుంత సిద్ధిరాములు, సంపత్ మాధవరెడ్డి, గుమ్మడి మధుసూదన్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నరేందర్‌రెడ్డి, తోకల నగేష్‌రెడ్డి, సమ్మయ్య నేత, యేసు, శ్రీను, కాలే నగేష్, గణేష్, బాల మల్లేష్, విజయ్ హరీష్, ప్రసాద్, అశోక్, విద్యార్థులు పాల్గొన్నారు.

### మూడవసారి గులాబీ జండా ఎగురవేయడం ఖాయం : ఎమ్మెల్యే కెపి

**నిజాంపేట, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడవసారి గులాబీ జండా ఎగురవేయడం ఖాయమని, హ్యాట్రిక్ విజయం సాధించడం తథ్యమని ఎమ్మెల్యే కెపి వివేకానంద్ పేర్కొన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 22వ డివిజన్ స్వతంత్ర కార్పోరేటర్ పైడి మాధవి బిఆర్‌ఎస్ ప్రభుత ్వం చేస్తున్న అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎమ్మెల్యే, మేయర్ కొలన్ నీలగోపాల్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్‌రాజ్‌యాదవ్‌ల సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు. కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు, కార్యకర్తలకు పార్టీ ఎల్లవేళలా ఉండగా ఉంటుందని కార్యకర్తల అభిమతమే పార్టీ ఎజండా అని, రాష్ట్రంలోనే అత్యధిక సభ్యత్వం గల పార్టీ మనది, దేశంలోనే ఈ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం అమలుపరుస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. హైదరాబాద్‌కు ఐటి పరిశ్రమతో విశిష్ట గుర్తింపు తెచ్చిన మినిస్టర్ కెటిఆర్ మార్గదర్శకత్వంలో నియోజకవర్గంలోని ప్రతినిధులు అందరూ కలిసికట్టుగా పనిచేస్తూ నిజాంపేట్ మున్సిపల్ కార్పోరేషన్ తీర్చుదిద్దుదామని పిలుపునిచ్చారు. కార్పోరేటర్లు, పాల్గొన్నారు.



రుస్తుంపేట ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్న విధ్యార్థినులు, ఉపాధ్యాయులు తదితరులు

## రుస్తుంపేటలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**నర్సాపూర్, అక్టోబర్ 12.ప్రభాతవార్త:** మండల పరిధిలోని రుస్తుంపేట గ్రామంలోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ సాంప్రదాయమైన సద్దుల బతుకమ్మ పండగను పురస్కరించుకొని గురువారం ఈ ఉన్నత పాఠశాలలో విధ్యార్థినులు, ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ఆవరణలో విధ్యార్థినులు, మహిళలు బతుకమ్మలను తీసుకు వచ్చి పాఠశాల ఆవరణలో ఒక చోట చేర్చి బతుకమ్మ ఆటను ఆడారు. ఈ బతుకమ్మ సంబరాల్లో పాఠశాలకు చెందిన విధ్యార్థినులు. ఉపాధ్యాయులు, మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రుస్తుంపేట ఉన్నత పాఠశాలలో బతుకమ్మ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. కాగా ఈరోజునుండి తసరా సెలవులను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యా యులు పద్మజ, సుధారాణి, శ్రీలత, లక్ష్మణ్‌స్వామి, కృష్ణ, రేగన్‌నాయుడు, పాపయ్య, సుదర్శన్ తో పాటు పాఠశాల విధ్యార్థిని. విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్‌లో వాహనాల తనిఖీ

**నర్సాపూర్, అక్టోబర్ 12.ప్రభాతవార్త:** తెలంగాణా రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు నిర్వహిస్తున్నందున ప్రభుత్వం ఎన్నికల కోడ్ విధించిన నేపధ్యంలో నర్సాపూర్‌లో బుదవారం నర్సాపూర్ పోలీసులు అన్ని ప్రదాన రూట్లల్లో వాహానాలను తనిఖీ కార్యక్రమాన్ని చేపట్టారు. తూప్రాన్ డిఎస్పీ యాదగిరి రెడ్డి, అదేశాల మేరకు నర్సాపూర్ సిఐ షేక్ లాల్ మధార్, ఎస్ఐ శివకుమార్ ల అధ్వర్యంలో వాహానాల తనిఖీని నిర్వహించడం జరిగింది.

## ఎమ్మెల్యే జిఎంఆర్ కే మా సంపూర్ణ మద్దతు

**పటాన్‌చెరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త:**

పటాన్‌చెరు నియోజకవర్గం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలంటే సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాబోయే ఎన్నికల్లో బిఆర్‌ఎస్ పార్టీకి పట్టం కట్టాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం పటాన్ చెరు మండలం పరిధిలోని ఇస్నాపూర్, పోచారం గ్రామాలకు చెందిన బిజెపి కార్యకర్తలు జిఎంఆర్ సమక్షంలో బిఆర్‌ఎస్ పార్టీలో చేరారు.



హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఎన్నికలలో నిల్చోబోయే హెచ్‌హెచ్‌హెచ్‌సిఏ ప్యానల్ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్, బాబూరావు, భాస్కర్, గేరార్డ్ కార్, రోహిత్ అగర్‌వాల్, దజ్‌వాల్టేర్ తదితరులు

### కాంగ్రెస్ గడపగడపకు ప్రచారం

**పటాన్‌చెరు, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** సోల క్‌పల్లి, ఇమామ్ నగర్ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యాంటిల హామిల నినాదం కరపత్రాలతో ఇంటింటి ప్రచారం జిన్నారం మండల ఎంపిపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గంగు రమేష్ ఆధ్వర్యంలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామనీ, ఇవి ప్రజలకు స్పష్టంగా అర్థమయ్యేలా వివరిస్తూ ప్రచారం చేపట్టామని తెలిపారు.



కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ప్రచారం చేస్తున్న కాట శ్రీనివాస్‌గౌడ్

## కాంగ్రెస్ గ్యారంటీ పథకాలపై ప్రచారం చేస్తున్న కాట శ్రీనివాస్‌గౌడ్

**అమీన్‌పూర్, అక్టోబర్12 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గురువారం అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని వందనపురి కాలనీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్‌గౌడ్, మున్సిపాలటీ ప్రెసిడెంట్ శశిధర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్, కౌన్సిలర్ లావణ్య, శశిధర్, జనరల్ సెక్రటరీలు రమేష్ యాదవ్, ఎండి సలీమ్, మహేష్, నాయకులు ప్రకాష్, మురళి, విజయ్, ఈశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

## వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం, అన్నదానం

**గజ్వేల్ టౌన్, అక్టోబర్ 12 (ప్రభాతవార్త):**

ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం గజ్వేల్ పట్టణంలోని ఇందిరాపార్కు చౌరస్తా వద్ద సుమారు 300 మందికి అల్పాహారం, ప్రజ్ఞాపూర్‌లో మధ్యాహ్నం సుమారు 200 మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ గోలి సంతోష్, సీనియర్ నాయకుడు నంగునూరి సత్యనారాయణలు మాట్లాడుతూ వంగపల్లి అంజయ్య స్వామి జన్మదినం సందర్భంగా ఐవిఎఫ్ ఆధ్వర్యంలోఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలను భక్తి మార్గంలో నడిపిస్తూ, ప్రతి మంగళవారం కాచారం ఎల్లమ్మ దేవాలయం వద్ద అన్నదానం చేస్తూ సమాజానికి తనవంతు సేవలు అందిస్తున్న వంగపల్లి అంజయ్యస్వామి నిండు నూరేళ్ళు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తోట బిక్షపతి, అంతునూరి శివకుమార్, ఉత్తునూరి సంపత్, సామ శ్రీధర్, సిరిపురం సత్యనారాయణ, ఉమేష్, వెంకటేష్, గందె సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

### బతుకమ్మ పండగ ఆత్మ గౌరవ పండుగ -ఎంపిడిఒ

**కొండపాక, అక్టోబర్ 12, ప్రభాతవార్త**

తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు బతు కమ్మ పండుగ ప్రతీక అని ఎంపిడిఒ రాంరెడ్డి అన్నారు. గురువారం కుకునూరుపల్లి మండల ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన బతుకమ్మ పండుగ సంబరాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.


**CLASSIFIEDS** వార్త VAARTHA CLASSIFIEDS

**LOST**

★ నేను ఆర్.వసంత రావు నా షేర్ సర్టిఫికేట్ HDFC బ్యాంక్ లిమిటెడ్ 24.05.2023న పోగొట్టుకొనడం/ మిస్సింగ్ జరిగింది. దాని వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. ఫోలియో నెం. HB0444256, సర్టిఫికేట్ నెం. 000007285. డిస్టింక్టివ్ నెం. (S) 10634661 – 10635660 షేర్‌ల సంఖ్య: 1,000. సంప్రదించవలసిన ఫోన్ నెం. 8886592930.

**CHANGE OF NAME**

★ I, MIRJUMLA HARI KANTH S/o. DHARAM PAUL, aged about 48 years, R/o. Flat 222 Block 5, GKs Pride Apartments, Yapral, M-M District, Telangana State-500087, I hereby declare that my father name DHARMA PAUL and DHARAM PAUL are same and one person only.

(Ro.No.30752)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II**
**1st floor, Triveni complex, ABIDS AT HYDERABAD**

**O.A. No. 510 of 2023**

Between:
PUNJAB NATIONAL BANK,
Circle SASTRA Hyderabad, Plot No.03, Regency Plaza, Maitrivihar Area Ameerpet, Hyderabad-500038.
Rep. by its Chief Manager .....Applicant
AND
1.Mrs.N.Shobha Rani w/o late N Vijayendra, Aged about 46years, Occ: Business, R/o H.NO.8-2-682/32/C, Road No.12, Banjara Hills, Hyderabad – 500034.
2.Mr.G.G.K. Narasimha Murthy, s/o GLN Sharma, Aged about Major, Occ:Business, R/o H.No.1-7-138/1, Zamistanpur, Hyderabad- 500048.
.....Defendants
To
Mrs.N.Shobha Rani w/o late N Vijayendra, Aged about 46years, Occ: Business, R/o H.NO.8-2-682/32/C, Road No.12, Banjara Hills, Hyderabad – 500034.

Whereas, the Hon'ble Tribunal is pleased to issue summons on the said Application u/s 19(4) of the RBD Act, 1993 filed against you for recovery of a sum of **Rs.32,39,607/-** together with future interest, costs and for other reliefs (application along with copies of documents etc., annexed/ can be obtained from the counsel).

In accordance with sub-section(4) of the section 19 of the Act, you the defendants are directed as under:-

1. To show cause within 30 days of the service of summons as to why the reliefs prayed for should not be granted;
2. to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
3. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial No. 3A of the original application pending hearing and disposal of the Application for attachment of properties;
4. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business and of the assets and properties specified or disclosed under serial No. 3A of the original application without the prior approval of the Tribunal;
5. You shall be liable to account for sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
6. You are also directed to file Written Statement with a copy thereof furnished to the applicant and to appear before The Debts Recovery Tribunal-II at Hyderabad on **30-11-2023 at 10:30 AM** failing which the application shall be heard and decided in your absence.

(BY ORDERS OF THE HON'BLE DRT-II, AT HYDERABAD)
N.V.SUBBA RAJU, ADVOCATE
# 6-4-471, Krishna Nagar Colony,
Opp : Gandhi Hospital, Bholakpur,
Secunderabad-500 080
Phone : 040-29705178, 9246580178
Counsel for Applicant/Bank



**IN THE COURT OF THE HON'BLE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT: SECUNDERABAD**
**O.S.No. 884 OF 2023**

Between:
1) **Smt. M.Nagendra Mani,** W/o. Late. Anumula Satyanarayana Reddy, R/o. H.No. 12-13-458, Street No.1, Nr. Bank of Baroda, Lallaguda, Tarnaka, Secunderabad-17.
2) **Sri. Anumula Chandra Sekhar Reddy,** S/o.Late.Anumula Satyanarayana Reddy, R/o. H.No.12-13-293, Street No.9, Near St. Anns School, Lallaguda, Tarnaka, Secunderabad-17.
3) **Sri. Anumula Raja Sekhar Reddy,** S/o. Late. Anumula Satyanarayana Reddy R/o. H.No.12-13-458, Street No.1, Near Bank of Baroda, Lallaguda, Tarnaka, Secunderabad-17.
4) **Smt. Pallavi Reddy Pondugula,** D/o. Late. Anumula Satyanarayana Reddy R/o. H.No.2-22-291/25, Flat No.401, Star Apartment Bhagyanagar Colony, Opp: KPHB, Kukatpally, Hyderabad-72. ... Plaintiffs
AND
1) The Tahasildar/Mandal Revenue Officer Tukaramgate Mandal, Secunderabad.
2) All Concerned ...Defendants
To,
**All Concerned ...Defendant No.2**

This is to inform that the above named Plaintiffs have filed suit for Declaration for declaring them as legal heirs of **Late Anumula Satyanaraya Reddy S/o. A. Panakala Reddy,** the case is posted on **06-11-2023**. If anybody having any objections, they are hereby directed to appear before the above mentioned court on the above said date at 10.30.A.M. either in person or through an Advocate, if failed to appear before the court, the matter will be decided as per law.

// By the Order of the Court //
**M/s. K.RANJIT KUMAR,** Advocate, Office at Flat No.101, Vijaya Mani Sai Arcade, H.No.81-369/370/346, Shivaji Nagar, Secunderabad-03.



**IN THE COURT OF THE 1st JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT SECUNDERABAD**
**O.S.No. 850 0F 2023**

BETWEEN :-
**Mrs. NAUSHEEN RAFIUDDIN & OTHERS,** Secunderabad ...PLAINTIFFS
AND
**MRO & All Concerned** Secunderabad ...DEFENDANTS
To,
**All Concerned** Secunderabad & Hyderabad ...DEFENDANT NO.2

Please take notice that the Plaintiffs have instituted the present above suit for declaration of legal heirs of deceased **Mr. SYED RAFIUDDIN,** Son of Late Syed Yousufuddin, R/o H.No. 1-8-342/3, Patigadda, Begumpet, Secunderabad, against the Defendants in the above Court and the suit is coming for the appearance of Defendants namely on **30.10.2023 at 10.30 A.M.** in the above Court. In case, If you failed to appear, the matter would be heard and decided exparte against you.

//By Order of the Hon'ble Court//
**Sd/- P.C. YADAV**
**M.A. BAIG**
**Advocates**
Office: 11-3-942, 1st Floor, New Mallepally, Hyderabad.



**IN THE COURT OF THE HON'BLE XI ADDL JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : SECUNDERABAD**
**O.S. No. 809 0F 2023**

Between:
**Malathi Krishna ...Plaintiff**
AND
**All Concerned & others ...Defendants**
To,
**All Concerned ...Defendant No.1**

**NOTICE**

That the above named Plaintiff filed the above Suit for Declaration against you and two others to declare her as legal heir of deceased P.K. Rahul S/o P Krishna Swamy Penta, who died intestate on 05.10.2021 the said suit is posted on 19.10.2023 for objections. If any person or persons are having any objections he/she/they may appear before the Hon'ble Court on **19.10.2023 at 10.30 A.M.** either in person or through an advocate, failing which the matter will be decided as per law in your absence.

(BY ORDER OF THE COURT)
**Sd/- KASI REDDY JAGATHPAL REDDY**
**Advocate**
3-4-491/1, 1st Floor, Barkatpura, Hyderabad. **Cell: 9246364644**
**Counsel For the Plaintiffs**



**IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT : HYDERABAD**
**O.S. No. 2981 OF 2021**

Between:-
**Karne Vamsi Krishna ...Plaintiff**
And
**R. Anil Kumar Reddy & Another ...Defendants**
To,
**R. Anil Kumar Reddy,** S/o. R. Venkat Reddy, R/o. Flat No.201, Meghana Sai Tejas Apartment, CIEFL Colony, Kalyan Nagar, East Anand Bagh, Medchal - Malkajgiri District. **...Defendant No.1**

Whereas the above named Plaintiffs filed a suit for Perpetual Injunction against you and the same is stands posted to **30-10-2023.**
You are hereby directed to appear on **30-10-2023 at 10:30 AM** either in person or through pleader, else the matter will be heard and decided Ex-parte.

//BY ORDER OF COURT //
**Mohammed Aleemullah**
**Advocate**
D.No.11-4-892, Chilkalguda, Secunderabad-61.



**PUBLIC NOTICE**

This is to inform that my client **CH. RAKESH,** S/o. CH. ARJUNA RAO, R/o. Hyderabad, lost original linked document No. 5361/2013 dt.30-8-2013 of Sub Registrar, Saroornagar, R.R. Dist., pertaining to Flat No.402, "SRI SRINIVASA NIVAS" admeasuring 1025 SFT. Situated at New Maruthi nagar, R.R. Dist. while shifting the house at New Maruthinagar,
Public are hereby informed that if the above said document No.5361/2013 is found, intimate to the undersigned.

**Sd/- J. RANGA RAO**
*M.A., LL.B.,*
**ADVOCATE,**
H.No.1-6-77/A,
OPP: RAMALAYAM
CHAITANYAPURI COLONY,
HYDERABAD-500060
**Cell No.9849205963**

# కాంగ్రెస్ గూటికి ముద్దగౌని దంపతులు

## టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన ముద్దగోని రామ్మోహన్‌గౌడ్ దంపతులు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** ఎల్‌బినగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్ ఆయన సతీమణి మాజీ కార్పొరేటర్ ముద్దగౌని లక్ష్మిప్రసన్నరామ్మోహన్‌గౌడ్ గురువారం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కిగౌడ్ పోటీ చేస్తున్నట్లుగా గత 2 నెలలుగా ప్రచారం జరుగుతున్న సంగతి విధితమే. ఈ నేపథ్యంలో రామ్మోహన్‌గౌడ్ ఆయన సతీమణి లక్ష్మిప్రసన్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరడం నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. బిఆర్ఎస్ నుంచి 2014, 2019 రెండు పర్యాయాలు రామ్మోహన్‌గౌడ్ అసెంబ్లీ ఎన్నికలలో పోటీచేసి ద్వితీయ స్థానంలో నిలిచాడు. లక్ష్మీప్రసన్న ఒకసారి కార్పొరేటర్‌గా ఘన విజయం సాధించారు. గత జిహెచ్ఎంసి ఎన్నికలలో కేవలం 30 ఓట్ల మెజారిటీతో ఓటమి చెందారు. దశాబ్దం పాటు బిఆర్ఎస్‌పార్టీలో ఎల్బీనగర్ నియోజకవర్గంలో కీలక పాత్ర పోషించిన రామ్మోహన్‌గౌడ్‌కు ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ ఎన్నికలలో పార్టీ అధిష్టానం టికెట్ కేటాయించకపోవడంతో ఆయన ప్రత్యామ్నాయంవైపు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో నియోజకవర్గంలోని తన అనుచరులతో పలుమార్లు సభలు, సమావేశాలు నిర్వహించారు.

బిఆర్ఎస్‌లో తనకు అవకాశం ఇవ్వలేద ని గత 2నెలల నుంచి రామ్మోహన్‌గౌడ్ అసంతృప్తిగా ఉన్నారు. కాగా మధు యాష్కి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో బిఆర్ఎస్‌లో అసంతృప్తిగా ఉన్న ముద్దగౌని చివరకు తన సొంత గూటికి చేరుకున్నారు. ముద్దగౌని కాంగ్రెస్‌లోకి రావడంపట్ల నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఎల్బీనగర్ నియోజక వర్గంలో రాజకీయాలు మరింత వేడెక్కాయి. రామ్మోహన్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరిక సమయంలో డీసీసీ అధ్యక్షుడు చల్ల నరసింహారెడ్డి, ఎల్బీనగర్ అభ్యర్థులుగా పోటీలో ఉన్న జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, మల్‌రెడ్డి రాంరెడ్డి పలువు రు ముఖ్య నాయకులు ఆయన వెంట ఉన్నారు.

## కాంగ్రెస్ పథకాలతో ప్రజలకు మేలు : మైనంపల్లి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తదితరులు

**మల్కాజిగిరి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** మౌలాలి పరిధిలోని గాయత్రినగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాలనీవాసులతో కలిసి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 పథకాల గురించి వివరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాలనీలో ఎలాంటి సమస్యలున్నా వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్, పిట్టల శ్రీనివాస్, జి.ఎన్.వి.సతీష్‌కుమార్, డివిజన్‌అధ్యక్షుడు వినోద్‌యాదవ్, ఎస్.ఆర్.ప్రసాద్, నాయకులు రాజేందర్‌రావు, లోహిత్‌రెడ్డి, చుంకు శ్రీనివాస్, అనిల్‌కుమార్, సంతోష్ రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

## మీర్‌పేట్ నాగార్జునలో బతుకమ్మ సంబరాలు



బతుకమ్మ ఆడుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**సరూర్‌నగర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** మీర్‌పేట్‌లోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో గురువారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. పండుగ సెలవులు ఉండడంతో పాఠశాలలో ముందస్తు బతుకమ్మ, దసరా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయురాళ్లు, విద్యార్థినులు రంగు రంగుల పుష్పాలతో చూడ ముచ్చటగా తయారు చేసిన బతుకమ్మలను పాఠశాల ప్రాంగణంలో ఉంచి పూజలు చేసి బతుకమ్మ ఆట, పాటలతో అదే విధంగా సాంప్రదాయ కోలాటం, గుజరాతీ దాండియా నృత్యాలతో సందడి చేశారు. కనుల పండువగా జరిగిన ఈ వేడుకల్లో ప్రిన్సిపాల్ డి.మహేష్, ఇంచార్జులు దుర్గ, రాధిక, సంధ్య, ప్రశాంతి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రొమ్ము క్యాన్సర్‌ను ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయవచ్చు : డాక్టర్ సజాద్



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ సాలం షాహిద్, డాక్టర్ సజాద్

**మలక్‌పేట, అక్టోబరు 12 ప్రభాతవార్త :** రొమ్ము క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య నానాటికి పెరుగుతుందని హెచ్ఓడీ సీనియర్ అనెస్థిషియా వైద్యుడు డాక్టర్ సజ్జాద్ తెలిపారు. రొమ్ము క్యాన్సర్‌పట్ల ఎటువంటి భయం అవసరం లేదని, ప్రాథమిక దశలో గుర్తిస్తే తప్పకుండా చికిత్స చేయవచ్చునని స్పష్టం చేశారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ అక్టోబర్ నెలను రొమ్ము క్యాన్సర్ అవగాహన నెలగా నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా గురువారం మలక్‌పేటలోని బీబీ క్యాన్సర్ దవాఖాన ఆధ్వర్యంలో నిర్వహించిన రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమానికి కార్పొరేటర్లు ఎం.ఏ.సలాం షాహీద్, మినాజుద్దీన్‌లు ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ రొమ్ముక్యాన్సర్ బాధితుల సంఖ్య నిశ్శబ్దంగా ప్రబలుతుందని, వ్యాధి లక్షణాలను గుర్తించి, మమోగ్రఫీ పరీక్షలను చేయించుకోవాలని సూచించారు. శరీరంలో నొప్పి లేకుండా ఎటువంటి వాపు వచ్చిన క్యాన్సర్ కణితిగా అనుమానించాలని పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యం, అవగాహన కల్పించేందకు కృషి చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆంకాలజిస్ట్ సర్జన్ డాక్టర్ సౌమ్య రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఇలియాస్, డాక్టర్ వికాస్, ఆపరేషన్స్ జిఎం సమీర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తాం : మంగమ్మశివకుమార్



ఇంటి ఇంటి ప్రచారం నిర్వహిస్తున్న మంగమ్మశివకుమార్ ఇతర నాయకులు

**తుర్కయంజాల్, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ 21 వ వార్డులో 2వరోజు ప్రచారంలో భాగంగా మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొత్తకుర్మ మంగమ్మశివకుమార్ గురువారం శ్రీశ్రీ ఎన్‌క్లేవ్‌లో ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్, నాయకులు గుడ్ల అర్జున్, గిరిధర్, చెక్క కిషన్, లక్ష్మిపతి, రవి, కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ డివిజన్‌లో కార్పొరేటర్ రజితరెడ్డి పరమేశ్వర్‌రెడ్డి గడప గడపకు ప్రచారం

**ఉప్పల్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** ఉప్పల్ డివిజన్ చాకలీబస్తీ, కుమ్మరిబస్తీ తదితర ప్రాంతాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గడప, గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఉప్పల్ చాకలీబస్తీ, కుమ్మరిబస్తీ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి పచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఐదు గ్యారంటిలపై ఇంటింటికి ప్రచారం చేస్తున్నామని తెలిపారు. పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి, ఏ బ్లాక్ అధ్యక్షుడు ఎం.పరమేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బాకారం లక్ష్మణ్, కార్యదర్శి తుమ్మల దేవిరెడ్డి, గొరిగె మహేష్, పాలడుగు లక్ష్మణ్, నవీన్‌యావ్, రాఘవేంద్రగుప్త, నాగారం వెంకటేష్, బాకారం అరుణ్, తోకట రాజు, సుబ్బారెడ్డి, మహిళా నాయకురాలు రేణుక, సోము బాలమణి, విజయ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ పాలన విభాగాధిపతి డాక్టర్ చంద్రయ్య

**నేరెడ్‌మెట్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** ప్రతి విద్యార్థి మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలని ప్రభుత్వ పాలన శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ జి.చంద్రయ్య పేర్కొన్నారు. గురువారం నేరెడ్‌మెట్ వాజ్‌పేయినగర్‌లోని ప్రభుత్వ కళాశాలలో 'పిల్లల కోసము' అనే కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శైలజ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రయ్య మాట్లాడుతూ జాతీయ సేవావిభాగంలో వాలంటీర్లుగా నమోదైన విద్యార్థినీ, విద్యార్థులు తమ దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారికి విద్యను నేర్పించాలని సూచించారు. అంతేకాకుండా ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే బాధ్యతను తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జాతీయ సేవా విభాగం అధిపతి డాక్టర్ రమేష్, డాక్టర్ జగన్, జి. మల్లిక, కళాశాల అధ్యాపక బృందం డాక్టర్ రచన, డాక్టర్ అహల్య, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గూటికి చేరిన తెలంగాణ సంపత్



మంత్రి కేటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన తెలంగాణ సంపత్ తదితరులు

**ఉప్పల్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు, బిజెపి నేత తెలంగాణ సంపత్ గురువారం తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గతంలో బిఆర్ఎస్ పార్టీలో పనిచేసిన సంపత్ అప్పటి మంత్రి ఈటెల రాజేందర్ వెంట బిజెపిలో చేరారు. అయితే కొద్ది రోజులుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న తెలంగాణ సంపత్ తిరిగి బిఆర్ఎస్ గూటిలో చేరారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తిరిగి బిఆర్ఎస్‌లోకి రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, గెల్లు శ్రీనివాస్‌యాదవ్, తాడూరి శ్రీనివాస్, గొల్లూరి అంజయ్య, అంబటి జగదీష్, నెర్థం బాస్కర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం : బిఎల్ఆర్



లక్ష్మారెడ్డికి మద్దతుగా బిఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నేతలు, కార్యకర్తలు

**ఉప్పల్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** ఉప్పల్‌లో బిఆర్ఎస్ జెండా ఎగురవేస్తామని ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఉప్పల్ సర్కిల్‌కు చెందిన పలువురు పార్టీ నేతలు మంత్రి కేటిఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జి.జగదీశ్వర్‌రెడ్డి, లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పార్టీల నేతలు తెలంగాణ సంపత్, పాయసం గోపాల్, కామేశ్వర్‌రావు, జి.యాదగిరియాదవ్, పున్న యాదగిరి, ప్రవీణ్, నర్సింగ్, పూర్ణచందర్‌రెడ్డి, పాయసం రాజు, శివకుమార్, శ్రీను, మల్లేష్, పి.నరసింహా, వెంకటేష్, రాము తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్‌లో బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం ఖాయమన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. పార్టీ కోసం పనిచేసే వారికి తగు గుర్తింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నేతలు తాడూరి శ్రీనివాస్, గంధం నాగేశ్వర్‌రావు, కొత్త రామరావు, అంబటి జగదీష్, నెర్థం భాస్కర్‌గౌడ్, చేర్యాల శ్రీనివాస్, ప్రభాకర్‌రెడ్డి, గజ్జెల సత్యరాజ్‌గౌడ్, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

## పార్టీ బ్యానర్లు, గోడ పోస్టర్ల తొలగింపు




పోస్టర్లు తొలగిస్తున్న మున్సిపల్ సిబ్బంది

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** శాసనసభ ఎన్నికల నగర మోగడంతో అధికారులు రంగంలోకి దిగారు. ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి పంకజ నేతృత్వంలో మున్సిపల్ సిబ్బంది నియోజకవర్గ వ్యాప్తంగా రంగాల్లో దిగారు. ఎన్నికల నిబంధనలు నేపథ్యంలో రాజకీయ పార్టీలు ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు, పోస్టర్లు తొలగించారు. పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్లను పూర్తిగా తొలగిస్తున్నారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిబంధనలను పాటించాలని ఆమె సూచించారు.

## సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు శ్రీరామరక్ష



మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని కలిసిన తీగల అజిత్‌రెడ్డి

**మలక్‌పేట, అక్టోబరు 12 ప్రభాతవార్త :** సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌కు శ్రీరామరక్ష అని మలక్‌పేట నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డిని నాయకులు, కార్యకర్తలతో కలిసి అజిత్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు రకాల సంక్షేమ పథకాలను సిఎం కెసిఆర్ సారథ్యంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి సాధించిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చల్లూరి రఘునందన్‌రెడ్డి, అభిషేకం, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత క్రమంలో డివిజన్ సమస్యలను పరిష్కరిస్తా : కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ జీవన్‌రెడ్డి

**హయత్‌నగర్, అక్టోబరు 10 ప్రభాతవార్త:** ప్రాధాన్యత క్రమంలో నిధులను కేటాయించి కాలనీవాసుల సమస్యలను పరిష్కరిస్తామని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని రామకృష్ణనగర్‌లో ఆయన గురువారం పర్యటించి కాలనీవాసులతో చర్చించి సమస్యలను తెలుసుకున్నారు. కాలనీవాసులు సమస్యలను, కాలనీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులను కార్పొరేటర్‌కు వివరించారు. జీహెచ్ఎంసీ అధికారులతో సమీక్షించి సాధ్యమైనంత త్వరగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ వారికి హమీనిచ్చారు. పారిశుధ్యం మెరుగుపరుచడానికి కాలనీవాసులు సహకరించాలని, పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులు ధరిచేరకుండా చూసుకోవాలని సూచించారు.

## బిఎల్ఆర్‌కు మద్దతు ప్రకటించిన పావనీరెడ్డి

**ఉప్పల్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మాజీ కార్పొరేటర్ పి.పావనీరెడ్డి మద్దతు ప్రకటించారు. ఈ మేరకు గురువారం జరిగిన కార్యక్రమంలో ఆమె బిఆర్ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించి పార్టీ అభ్యర్థిని గెలిపించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేస్తామని, పార్టీలో అన్ని వర్గాలను కలుపుకునిపోతామని, ప్రతి ఒక్కరి సేవలు పార్టీ తీసుకుంటుందన్నారు. గత నాలుగు రోజులుగా స్థానికంగా లేకపోవడం వల్ల పార్టా కార్యక్రమాల్లో పాల్గొనలేదని పావనీరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పి.మోహన్‌రెడ్డి, తాడూరి శ్రీనివాస్, గోల్లూరి అంజయ్య, బేతాళ బాలరాజు, బండారు నీలంరెడ్డి, రాజేందర్‌రెడ్డి, వంజరి ప్రవీణ్,మల్లేష్ వంశరాజ్, సురేందర్‌రావు, బాలనరిసంహా, యాకయ్య, రాజిరెడ్డి, సురేందర్‌చారి, నాగేశ్వర్‌రెడ్డి, నరసింహా, గోవర్ధన్ పాల్గొన్నారు.

## గ్రామీణ బ్యాంకు, నాబార్డు ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు

**సరూర్‌నగర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** తెలంగాణ గ్రామీణ బ్యాంకు, నాబార్డు ఆధ్వర్యంలో బడంగ్‌పేట్‌లో గురువారం మహిళలకు ఆర్థిక, సాంకేతిక రంగాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రీజినల్ అడ్వాన్స్ మేనేజర్ రమణారెడ్డి మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు చేసే మోసాల పట్ల మహిళలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఒక వేళ మోసపోతే టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేయాలని ఆయన అన్నారు. అదే విధంగా మహిళలు బ్యాంకుల ద్వారా ప్రభుత్వాలు అందించే పథకాల గురించి తెలుసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ గ్రామీణ బ్యాంకు ద్వారా గోల్డ్ లోన్లు, హౌసింగ్ లోన్లు, వ్యాపార రుణాలు అందివ్వడంతో పాటు మహిళల టిజిబి మహిళా ముద్ర యోజన ద్వారా రుణాలు అందజేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ శ్రీకిషన్, ఫీల్డ్ ఆఫీసర్ సాయి హర్షిత, ఆర్పీలు మంగ, రామిడి సరిత, సునీత, ఎస్‌హెచ్‌జి గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## వాసవినగర్‌లో గడ్డం సాయి ప్రచారం

**రామంతాపూర్, అక్టోబరు 11 ప్రభాతవార్త :** రామంతాపూర్‌లో బిజెపి ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం బిజెపి సీనియర్ నేత గడ్డం సాయికిరణ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గడ్డం సాయి కిరణ్ మాట్లాడుతూ ప్రజాదీవేన యాత్రలో భాగంగా మూడో రోజు వివిధ ప్రాంతాల్లో పర్యటించినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని సూచించారు. బిజెపితోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు రాగి వెంకట్‌రెడ్డి, పి.హనుమంతరావు, దుర్గేష్, లింగం, శ్రీను, కొమ్ము శివ, అనిల్, కవిత, సతీష్, పి.శంకర్, ఆవుల సుధాకర్, సుధర్శన్‌రెడ్డి, ఉపేందర్, రఘురెడ్డి, గడ్డం వెంకటసాయి. శివగౌడ్, చరణ్, పవన్, నవీన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబానికి చేయూత

**రామంతాపూర్, అక్టోబరు 12 ప్రభాతవార్త :** రామంతాపూర్ భరత్‌నగర్‌లో అనారోగ్యంతో మృతి చెందిన కె.అంజనేయులు కుటుంబానికి బిఎల్ఆర్ ట్రస్ట్ సభ్యులు చేయూత అందించారు. ఈ మేరకు గురువారం బిఎల్ఆర్ ట్రస్ట్ సభ్యులు జహంగీర్,చాంద్‌పాషా, స్వామి, వరుణ్‌యాదవ్, బాలు, సర్ఫరాజ్, సయ్యద్, నాగరాజు తదితరులు అనారోగ్యంతో మృతి చెందిన అంజనేయులు కుటుంబానికి రూ.పది వేల అర్థిక సహాయం అందజేశారు. పేదల కోసం బిఎల్ఆర్ ట్రస్ట్ సభ్యులు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఎల్ఆర్ ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్, కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదు : అందెల



కాలనీవాసుల సమావేశంలో ప్రసంగిస్తున్న అందెల శ్రీరాములు యాదవ్

**సరూర్‌నగర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** ప్రస్తుత బిఆర్ఎస్ అంతకు ముందు కాంగ్రెస్ పాలనలో ప్రజలపై అప్పుల భారం మోపి ప్రభుత్వాలు భూదందాలు చేశాయని మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంఛార్జి అందెల శ్రీరాములు యాదవ్ ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో బడంగ్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ అశోక్‌నగర్, సాయిరాంనగర్, వెంకటేశ్వర కాలనీలలో ఆయన పర్యటించి అక్కడి ప్రజలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీల్లో శిలాఫలకాలే తప్ప అభివృద్ధి లేదని అన్నారు. ఎన్నికల్లో ఓట్లకోసమే వందల శిలాఫలకాలు వేశారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇక్కడ ఇంటి, నీటి పన్నులు అధికంగా ఉన్నాయని అన్నారు. ఎన్నికల తర్వాత వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని ఆయన స్పష్టం చేస్తూ ఇంటి పన్నుల తగ్గింపు, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు చెరుకుపల్లి అధ్యక్షుడు, కార్పొరేటర్ నిమ్మల సునీత శ్రీకాంత్‌గౌడ్, నాయకుడు నిమ్మల శ్రీకాంత్‌గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునలో ఘనంగా బతుకమ్మ వేడుకలు



బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న రజనీవిఠల్‌రెడ్డి, ఉపాధ్యాయినిలు, విద్యార్థులు

**వనస్థలిపురం, అక్టోబరు 12 ప్రభాతవార్త :** వనస్థలిపురం డివిజన్ పరిధి శ్రీనివాసపురం కాలనీలోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటి ఒలంపియాడ్ పాఠశాలలో గురువారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ దుస్తులతో వచ్చిన చిన్నారులు బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యం చేస్తూ విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ వేడుకలకు విద్యా సంస్థల వైస్ చైర్‌పర్సన్ గుమ్మకొండ రజనీవిటల్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలపట్ల చిన్నారులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ వేడుకలలో విద్యా సంస్థల చైర్మన్ గుమ్మకొండ విఠల్‌రెడ్డి, సీఏవో అల్లు శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, వైస్ ప్రిన్సిపల్ ఏ.లక్ష్మి, ఇన్చార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మీడియా చైర్మన్ రాజకు సత్కారం



రాజును సన్మానిస్తున్న అరవింద్‌శర్మ తదితరులు

**ఎల్.బి.నగర్, అక్టోబర్ 12 ప్రభాతవార్త:** సరూర్‌నగర్‌మండల ఆర్యవైశ్య మహాసభ మీడియా కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన రాజుగుప్తను మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ప్రధానకార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, డివిజన్ అధ్యక్షుడు పెండ్యాల నగేష్‌లు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ బాధ్యతలు చేపట్టిన,ఆ పదవికి వన్నె తెచ్చే విధంగా పని చేయాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమంలో లింగస్వామిగౌడ్, కొంద్ర శ్రీనివాస్, కంచర్ల శేఖర్, వెంకటేష్‌గౌడ్, పబ్బు శ్రీనివాస్‌గౌడ్, పెంబర్తి శ్రీనివాస్, వల్లూరి రమేష్, దేవేందర్, జగన్‌గౌడ్, పబ్బు శేఖర్ పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పెంచాలి



విద్యార్థులు ప్రదర్శించిన మొక్కలను తిలకిస్తున్న శ్యాంసుందర్‌రెడ్డి

**మలక్‌పేట, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలుపెంచాలని ఓయు ప్రొఫెసర్ డాక్టర్ పి.కమలాకర్ పేర్కొన్నారు. దిల్‌సుకగర్‌లోని అనిబిసెంట్ ఉమెన్స్ కళాశాలలో బాటనీ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో గ్రీన్ వరల్డ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పండ్లు, కూరగాయలు, ఔషధ, అలంకరణ మొక్కలు, ఇండోర్, వివిధ రకాల మొక్కలను ప్రదర్శించి వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా కమలాకర్, కరస్పాండెంట్ డాక్టర్ శ్యాంసుందర్‌రెడ్డిలు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించడవల్ల విద్యార్థులకు మొక్కలపై అవగాహన పెంచడంవల్ల వాటి ఉపయోగాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. ముందు తరాలవారికి చక్కటి పర్యావరణాని ్న అందించడానికి మొక్కలు పెంచి సంరంక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సురేఖారెడ్డి, అరిఫియా అఫ్రిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు సముచిత స్థానం : కేటీఆర్



మంత్రి కెటిఆర్‌ను కలిసిన ఉద్యమకారుడు వెంకన్న

**మల్కాజిగిరి, అక్టోబర్ 12 ప్రభాతవార్త :** ఉద్యమకారులను విస్మరించకుండా తగిన ప్రాధాన్యతను కల్పిస్తామని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు తెలిపారు. మల్కాజిగిరికి చెందిన పలువురు పార్టీ నాయకులతో ఉద్యమంలో మల్కాజిగిరిలో కీలక బాధ్యత నిర్వహించిన వెంకన్న కేటీఆర్‌ను మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ ఉద్యమకారులకు సమన్యాయం చేస్తామని కేటీఆర్ పేర్కొన్నారు. ఆయా నియోజకవర్గాల్లో పని చేస్తున్నటువంటిఉద్యమకారులకు సముచిత స్థానం కల్పించి ఉంటుందని భావించామని, ఇటీవల పూర్తి విషయాలు తన దృష్టికి వచ్చాయని చాలామంది ఉద్యమకారులకు సరైన న్యాయం జరగలేదని తెలిసిందని, అన్యాయం జరగకుండా చూస్తామని ఆయన హామీ ఇచ్చినట్లు వెంకన్న తెలిపారు.